సాక్షి 24|7
ఖమ్మం
మంగళవారం 29-8-2017

సాగర్ వద్ద ఉద్రిక్తత

మానవహారం నిర్వహిస్తున్న తమ్మినేని తదితరులు



- సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా
- ప్రాజెక్టుపైకి వెళ్లేందుకు యత్నం
- గేటు తోసుకుని వెళ్లి ఎర్త్‌డ్యాంపై ర్యాలీ
- జలాశయంలో మానవహారం

సాక్షి ప్రతినిధి, ఖమ్మం:

ప్రజల తాగు, సాగునీటి అవసరాల కోసం కర్ణాటక ఆల్మట్టి డ్యాం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి తక్షణమే నీటిని విడుదల చేయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సీపీఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ పిల్లర్ వద్ద ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల నుంచి సోమవారం తరలివచ్చిన కార్యకర్తలు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సాగర్ జలాశయం ప్రధాన ప్రాజెక్టుపైకి వెళ్లటానికి అనుమతి లేదని పోలీసులు చెప్పటంతో అక్కడి నుంచి ఎర్త్‌డ్యాం గేటు వద్దకు చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. జలాశయంలోకి వెళ్లడానికి నిషేధాజ్ఞలు ఉన్నాయని.. లోనికి వెళ్లడానికి వీల్లేదని పోలీసులు వారించారు. దీంతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ

మిగతా 2వ పేజీలో

రవాణా శాఖ లక్ష్యం.. సాధించిన ఆదాయం వివరాలు

ఈ ఏడాది వసూలు లక్ష్యం	రూ.38.03కోట్లు
ఇప్పటివరకు సాధించింది	రూ.29.90కోట్లు
వసూలు చేసిన శాతం	78.63
వాహనాల రిజిస్ట్రేషన్	3,39,719
గతేడాది వాహనాల రిజిస్ట్రేషన్	3,16,991



జిల్లా రవాణా శాఖ కార్యాలయం

రవాణాకు రాబడి..!

లక్ష్యానికి చేరువలో రవాణా శాఖ

- టార్గెట్ రూ.38.03కోట్లు..
- ఇప్పటివరకు వచ్చింది రూ.29.90కోట్లు
- 78.63 శాతం వసూలు

సాక్షి ప్రతినిధి, ఖమ్మం:

రవాణా శాఖ లక్ష్యానికి చేరువలో ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం పెరిగిందనే చెప్పాలి. ఏడాది ముగింపునకు ఇంకా ఏడు నెలలు ఉండగానే.. నిర్దేశించిన లక్ష్యంలో 78 శాతం ఆదాయం సాధించింది. జిల్లా రవాణా శాఖకు రూ.38.03 కోట్లు లక్ష్యం విధించగా.. ఇప్పటివరకు రూ.29.90కోట్ల ఆదాయం సాధించింది. మొత్తం 78.63 శాతం ఆదాయం వసూలు చేసింది. జిల్లా పునర్విభజన తర్వాత లక్ష్యానికి చేరువలో ఈ ఆదాయం లభించడం విశేషం.

జిల్లాలో ఖమ్మం, వైరా, సత్తుపల్లి రవాణా

మిగతా 2వ పేజీలో

పైసా పైసా.. ఏ కైసా..!



జేబుకు చిల్లు పెడుతున్న ఆయిల్ కంపెనీలు

- రెండు నెలల్లో పెట్రోల్ రూ.6, డీజిల్‌పై రూ.2 చొప్పున పెంపు
- ఇబ్బందిపడుతున్న వాహనాల వినియోగదారులు

ఖమ్మంసహకారనగర్: అర్ధరాత్రి నిర్ణయాలు.. వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.. ఆయిల్ ధరలు పెంచమంటూనే.. కంపెనీలు రోజురోజుకూ సామాన్యులపై తీవ్ర భారం మోపుతున్నాయి. దీంతో సామాన్యులు వాహనాలు నడపాలంటేనే జంకుతున్నారు. జిల్లావ్యాప్తంగా 100 పెట్రోల్ బంక్‌లు ఉండగా.. వాటిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 40, హెచ్‌పీ 40, భారత్ పెట్రోలియం బంక్‌లు 20 ఉన్నాయి. రోజువారీగా వీటి ద్వారా లక్షలాది లీటర్ల పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరుగుతుంటాయి. జూలై 1వ తేదీన పెట్రోల్ లీటర్ ధర రూ.67.35 ఉండగా.. ఆగస్టు 28వ తేదీ(సోమవారం) నాటికి రూ.73.20 చేరింది. రెండు నెలల కాలంలోనే ఒక్క లీటర్‌పై పెట్రోల్ ధర రూ.5.85కి పెరిగింది. లీటర్ డీజిల్ ధర జూలై 1వ తేదీన రూ.58.21 ఉండగా..

మిగతా 2వ పేజీలో

సమస్యను గుర్తించాం..

10లో



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

- ఉప్పల్ ఎమ్మెల్యే ఎంవీఎస్‌ఎస్ ప్రభాకర్
- ముగిసిన గ్రానైట్ అసోసియేషన్ దీక్షలు

డెంగీతో మహిళ మృతి.. ఇంజక్షన్ వికటించి ఒకరు..

3లో

11లో

మినీ FOCUS

‘రవాణా’కు రాబడి..!

మొదటి పేజీ తరువాయి

శాఖ కార్యాలయాలు ఉండగా.. నిత్యం వీటికి సంబంధించిన అన్ని లావాదేవీలు ఈ కార్యాలయాల్లోనే నిర్వహిస్తారు. వాహనాల రిజిస్ట్రేషన్, క్వార్టర్లీ ట్యాక్స్, సర్వీస్ చార్జీలు, వాహన తనిఖీలకు సంబంధించి జరిమానాలు రవాణా శాఖ వసూలు చేస్తుంది. డ్రైవింగ్ లైసెన్స్ నుంచి లైఫ్‌ట్యాక్స్ వరకు ఈ శాఖ పరిధిలోనే ఉంటాయి. నిత్యం వందలాది మంది రవాణా శాఖ కార్యాలయానికి వచ్చి తమ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర పనులు చేసుకుంటుంటారు. ఇటీవల వాహనాల కొనుగోలు కూడా పెరగడంతో రవాణా శాఖకు ఆదాయం కూడా పెరుగుతోంది. రవాణా శాఖ కార్యాలయాల్లో ప్రతిరోజు అన్ని రకాల వాహనాలకు సంబంధించి వందలాది మంది ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తుంటారు.

ఆదాయం ఇలా..

ఈ ఏడాది వివిధ కేటగిరీల కింద కేటాయించిన లక్ష్యాలను సాధించే విషయంలో రవాణా శాఖ చేరువకు వచ్చింది. క్వార్టర్లీ ట్యాక్స్ నుంచి లైఫ్‌ట్యాక్స్, సర్వీస్ చార్జీలు ఇలా అన్ని ట్యాక్స్‌ల లక్ష్యాన్ని చేరుకుంటోంది. వాహన తనిఖీల ద్వారా సాధించాల్సిన లక్ష్యంలోనే కొంత మేరకు వెనుకబడి ఉంది. వాహనాల క్వార్టర్లీ ట్యాక్స్ లక్ష్యం రూ.5.83కోట్లు కాగా.. ఇప్పటికే రూ.5.33కోట్ల లక్ష్యాన్ని సాధించారు. లైఫ్ ట్యాక్స్‌కు సంబంధించి రూ.20.10కోట్లు కాగా.. రూ.17.35కోట్ల ఆదాయం సాధించారు. ఫీజులు రూ.4.30కోట్లకుగాను.. రూ.3.71కోట్లను ఇప్పటికే సాధించారు. సర్వీస్ చార్జీల లక్ష్యం రూ.10.5కోట్లు కాగా.. ఇప్పటికే రూ.8.9కోట్లు దాటింది. వాహన తనిఖీల ద్వారా రూ.6.75కోట్ల లక్ష్యం కాగా.. రూ.2.60కోట్లు వసూలయ్యాయి.

3,39,719 వాహనాలు రిజిస్ట్రేషన్..

ఈ ఏడాది ట్యాక్స్ వసూళ్లలోనే కాకుండా.. వాహనాల రిజిస్ట్రేషన్లలో కూడా రవాణా శాఖ మంచి జోరుమీదుంది. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తికాక ముందే గత ఏడాది వాహనాల రిజిస్ట్రేషన్ సంఖ్యను మించిపోయింది. ఈ ఏడాది 3,39,719 వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు చేశారు.

గత ఏడాది 3,16,991 వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. వీటిలో మోటార్ సైకిళ్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ అయ్యాయి. జిల్లాలో మోటారు సైకిళ్లను 2,44,280 మంది కొనుగోలు చేసి.. రిజిస్ట్రేషన్ చేయించుకోగా.. గత ఏడాది 2,28,947 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ తర్వాత స్థానంలో ఆటోలు ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 22,064 వాహనాలు రిజిస్ట్రేషన్ కాగా.. గత ఏడాది 20,579 వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అలాగే మోపెడ్‌లు ఈ ఏడాది 19,015 వరకు ఉండగా.. గత ఏడాది 18,957 మోపెడ్‌లు రిజిస్ట్రేషన్ అయ్యాయి.

సాగర్ ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

గేటు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. గేటును బలవంతంగా లాగి ఎర్త్‌డ్యాం పైకి చేరుకుని ర్యాలీగా రెండు కిలోమీటర్లు వెళ్లి జలాశయంలోకి చేరుకున్నారు. జలాశయ సమీపంలో మానవహారం నిర్వహించి జలాశయంలోకి దిగి నీటిని తాగి అక్కడే పులిహోర తిని నిరసన వ్యక్తం చేశారు.

పోలీసుల భారీ బందోబస్తు..

దర్నా నేపథ్యంలో ప్రధాన ప్రాజెక్టు గేటు, ఎర్త్ డ్యాం గేట్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. డ్యాంపైకి మిర్యాలగూడ డీఎస్పీ రామ్మోహన్‌రావు, సీఐలు కె.ఆదిరెడ్డి, కె.పార్థసారధి, సాగర్, పెద్దవూర ఎస్‌ఐలు గౌరినాయుడు, కె.శ్రీనివాసులు, ఐదుగురు ఏఎస్‌ఐలు, యాభై మందికి పైగా కానిస్టేబుల్‌లు, హోంగార్డులు, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.



ఎర్త్‌డ్యాంపై ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, సీపీఎం నేతలు

దామాషా పద్ధతిలో నీటిని పంచాలి : జూలకంటి

పెద్దవూర : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమావేశమై కృష్ణా బోర్డుతో చర్చలు జరిపి వచ్చే నీటిని దామాషా పద్ధతిలో ఎప్పటికప్పుడు పంపకాలు చేస్తే తప్ప నాగార్జునసాగర్ ఆయకట్టు రైతాంగం, ప్రజలకు న్యాయం జరిగే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం నాగార్జునసాగర్ పైలాన్ ఫిల్లర్ వద్ద ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల తెలంగాణ రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, చేతగానితనం వల్ల ప్రస్తుతం పైరాష్ట్రాల పాలకులు అడ్డగోలుగా ప్రాజెక్టులను కడుతున్నారని అన్నారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు డెడ్ స్టోరేజీలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కేవలం సాగునీటి శాఖ మంత్రులచే లేఖలు పంపించిం దే తప్ప.. ఈ విషయంపై సీఎంలు స్పందించడం లేదన్నారు. సీఎం కేసీఆర్ గోదావరి జలాలు, గోదావరి నదిపై ప్రాజెక్టులు, ఆ ప్రాంతంలో ఉన్న జిల్లాల గురించే మాట్లాడుతూ కృష్ణానది, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విషయంలో ఏనాడూ సమీక్ష నిర్వహించిన దాఖటాలు లేవన్నారు. సీఎం కేసీఆర్‌కు మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్ జంట నగరాలు అవసరం లేదా అని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల సీఎంలు వెంటనే స్పందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు, రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నున్నా నాగేశ్వర్‌రావు, బండా శ్రీశైలం, డబ్బికార్ మల్లేశం, మామిడి సర్వయ్య, వస్కుల మట్టయ్య, ఎండీ.సలీం, నాగార్జున, సయ్యద్ హాశం, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, అవుతా సైదులు, ఆనంద్, ప్రమీల, శ్రీను, శేఖర్‌రావు, ప్రభావతి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

WANTED
Teaching Staff
Primary :
HINDI, EVS, SOCIAL
WARDEN (Female)
Cont. : 97031 08999

ఏజంట్లు కావలెను
ఖమ్మం జిల్లాలలో ఈ క్రింది ఏరియాలకు సాక్షి పేపర్ పంపిణీ చేయుటకు ఏజంట్లు కావలెను.
బోనకల్, ఖానాపురం బైపాస్ (ఖమ్మం), రఘునాధపాలెం
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెల బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
సంప్రదించవలసిన నెంబర్ : 9705340866
SAKSHI

పైసాపైసా.. ఏ కైసా..!

మొదటి పేజీ తరువాయి

ఆగస్టు 28న(సోమవారం) నాటికి రూ.61.96 చేరగా.. రూ.3.75 చొప్పున పెరిగినట్లయింది. జూన్ 15వ తేదీ నుంచి రోజువారీ మార్పులు చేసిన క్రమంలో జూన్ 30వ తేదీ వరకు రోజుకు పైసల చొప్పున తగ్గించింది. ఆ తర్వాత రెండు నెలల కాలంలోనే పైసలు పైసలుగా పెంచుతూ చివరకు రూ.6 వరకు చేర్చింది.

భారీగా వినియోగం..

జిల్లాలో పెట్రోల్, డీజిల్ వాడకాలు భారీగా సాగుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు సైతం ద్విచక్ర వాహనాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటితోపాటు జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి కోసం వినియోగిస్తున్న యంత్ర పరికరాలు, ప్రైవేటు సంస్థలు, వ్యాపారాలకు పెట్రోల్, డీజిల్ వాడకం ఎక్కువగా ముడిపడి ఉంది. ద్విచక్ర వాహనాలతోపాటు ఆటోలు, లారీలు, బస్సులతో వేలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో భారీగా వినియోగం జరుగుతోంది. ఒక్కో లీటర్‌కు సుమారు రూ.6 వరకు పెట్రోల్ ధర పెరగటం వల్ల జిల్లాపై భారం లక్షల్లో పడుతోంది.

మార్పులతో బాదుడు..

కేంద్ర పెట్రోలియం శాఖ రోజువారీ ధరలు మార్పు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జూన్ 15వ తేదీ నుంచి రోజువారీగా పెట్రోల్, డీజిల్ ధరల్లో మార్పులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎవరూ ఊహించని విధంగా పెట్రోల్ ధర లీటర్ రూ.6 వరకు పెరగగా, డీజిల్ ధర రూ.3 వరకు పెరిగింది. అయితే ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న వాహనదారులు లబోదిబోమంటున్నారు. వాహనాల వాడకం తప్పనిసరి కావటంతో పైసల నుంచి రూపాయల వరకు ధర పెరిగినా ఎవరూ దీనిపై ప్రత్యేక దృష్టి సారించలేదు. దీంతో ఆయిల్ కంపెనీలు సైతం ప్రజల అవకాశాలను ఆసరా చేసుకొని భారీ మొత్తంలో ధరలు పెంచుతున్నాయి.

జూలైలో ధర పెంపు రోజువారీ ఇలా..(లీటరు ధర రూ.లలో)

తేదీ	పెట్రోల్	డీజిల్
1-7-17	67.07	58.09
2-7-17	67.05	58.13
3-7-17	67.12	58.25
4-7-17	67.07	58.22
5-7-17	67.07	58.23
6-7-17	67.19	58.40
7-7-17	67.33	58.62
8-7-17	67.47	58.88
9-7-17	67.67	59.17
10-7-17	59.87	59.42

ఆగస్టులో ధర పెంపు రోజువారీ ఇలా..

తేదీ	పెట్రోల్	డీజిల్
17వ తేదీ	72.30	62.35
18వ తేదీ	72.34	62.23
19వ తేదీ	72.44	62.13
20వ తేదీ	72.45	62.00
21వ తేదీ	72.62	61.94
22వ తేదీ	72.76	61.98
23వ తేదీ	72.82	61.98
24వ తేదీ	72.98	61.99
25వ తేదీ	73.12	61.95
26వ తేదీ	73.13	61.89
27వ తేదీ	73.17	61.96
28వ తేదీ	73.20	61.96

భయమేస్తోంది..



రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ ధరలతో వాహనం తీయాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. గతంలో పెట్రోల్ ధరలు తక్కువగా ఉండేవి. ప్రస్తుతం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రైవేటు ఉద్యోగాలతో కాలం వెళ్లదీస్తున్న వారు పెరిగిన ధరలతో బెంబేలెత్తుతున్నారు.

– బలుసుపాటి రామకృష్ణ, ప్రైవేటు ఉద్యోగి

ధరలు బాగా పెరిగాయి..



డీజిల్ ధరలు బాగా పెరిగాయి. గతంలో ధరలు పెరిగితే కొగ్దో గొప్పో తెలిసేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండాపోయింది. డీజిల్ కొట్టించిన సమయంలో ప్రత్యేకంగా చూస్తే తప్ప ధరల పరిస్థితి అర్థం కావటం లేదు. ధరలు పెరగటంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం.

– బాబు, ఆటో డ్రైవర్

రేపు జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన

సాక్షి ప్రతినిధి: రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 30న జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాద్ నుంచి బయలుదేరుతారు. సాయంత్రం 4గంటలకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట క్రాస్‌రోడ్డుకు చేరుకుంటారు. అక్కడ రామ్‌లీల ఫంక్షన్ హాలులో నిర్వహించే సమావేశానికి హాజరవుతారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రఘునాథపాలెం: మండలంలోని ఇల్లెందు–ఖమ్మం ప్రధాన రహదారిపై ఖమ్మం నుంచి మహబూబాబాద్‌కు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించే క్రమంలో రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఓ చెట్టును ఢీకొని ఆగిపోవడంతో కారులోని ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకుండా క్షేమంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ గోపి, స్థానికులు చేరుకొని కారులోని వారిని బయటకు తీశారు. కారులో ఉన్నవారంతా మహిళలే.

నాగులవంచలో డెంగీ బెల్స్

- మహిళ మృతి
- విషజ్వరాలతో వణుకుతున్న ప్రజలు
- గ్రామాన్ని సందర్శించిన డీఎంహెచ్‌ఓ


వైద్యసిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు, (ఇన్‌సెట్) డెంగీతో మృతి చెందిన బిల్లకంటి చిలకమ్మ(ఫైల్)

చింతకాని:

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో డెంగీతో బిల్లకంటి చిలకమ్మ (45) అను మహిళ ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. పదిరోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్న చిలకమ్మ ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో చికిత్స పొందుతుంది. జ్వరం అదుపులోకి రాకపోవటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఖమ్మం తీసుకెళ్లారు. ఆరోగ్యం క్షీణించటంతో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మమత ఆసుపత్రికి తీసుకెళ్లమని సూచించారు.

వెంటనే మమత ఆసుపత్రికి తీసుకెళ్లిన కొద్ది గంటల్లోనే ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

భయాందోళనలో ప్రజలు

నెలరోజుల నుంచి గ్రామ ప్రజలు విషజ్వరాలతో బెంబేలెత్తిపోతున్నారు. గ్రామంలో ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున సుమారు 400 మంది విషజ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినప్పటికీ జ్వరాలు అదుపులోకి రాకపోవటంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

గ్రామంలో సుమారు 250 మంది జ్వరపీడుతుల నుంచి రక్తనమూనాలను సేకరించి డెంగీ నిర్ధారణ పరీక్షలు జరపగా 26 మందికి డెంగీ పాజిటివ్ వచ్చినట్లు వైద్య అధికారులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ప్లేట్‌లెట్స్ ఎక్కించే యంత్రాన్ని ఏర్పాటు చేసి జిల్లా ప్రధానాసుపత్రి వైద్యసిబ్బందిచే మెరుగైన వైద్యసేవలను అందించి కాపాడాలని జ్వరపీడుతులు కోరుతున్నారు.

కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తాం: డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు

డెంగీ జ్వరపీడుతులకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను అందిచటమే తమ లక్ష్యమని డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు తెలిపారు. నాగులవంచ గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించి వైద్యశిబిరాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ జ్వరానికి మందులేదని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. టైగర్ దోమ వల్ల డెంగీ జ్వరం సోకుతుందని, టైగర్ దోమలు వృద్ధి చేసే లార్వా వల్లే డెంగీ కేసులు నమోదవుతున్నాయన్నారు. బోనకల్ మండల ఆరోగ్య కేంద్రంలో ప్లేట్‌లెట్స్ లెక్కించే యంత్రం ఉందని, జ్వరపీడుతుల నుంచి రక్తనమూనాలను సేకరించి ప్లేట్‌లెట్స్ లెక్కించేందుకు బోనకల్ పీహెచ్‌సీ పంపించాలని మండల వైద్యాధికారిని ఆదేశించారు. అలాగే జ్వరం అదుపులోకి రాని వారి నుంచి రక్తనమూనాలను సేకరించి డెంగీ నిర్ధారణ కోసం ఖమ్మం ప్రధానాసుపత్రికి పంపించాలని తెలిపారు. జ్వరాలు అదుపులోకి వచ్చేవరకు వైద్యశిబిరాన్ని 24 గంటలు అందుబాటులో ఉంచుతూ వైద్యసేవలను అందించాలని ఆదేశించారు. విషజ్వరాల తీవ్రతపై కలెక్టర్‌కు డీఎంహెచ్‌ఓ ఫోన్ ద్వారా అదుపునకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో నివాసాల మధ్య ఉన్న పాడుబడిన బావి విషజ్వరాలకు ప్రధాన కారణమని కలెక్టర్‌కు డీఎంహెచ్‌ఓ చెప్పటంతో తక్షణమే ఆ బావిని పూడ్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.

మాటూరుపేటలో విషజ్వరాలు

- భయాందోళనలో ప్రజలు
- 8 మందికి డెంగీ లక్షణాలు

మధిర: మండలంలోని మాటూరుపేట గ్రామంలో సుమారు 20 మంది విషజ్వరాలతో బాధపడుతున్నారు. వారిలో 8 మందికి డెంగీ లక్షణాలు కనబడుతున్నట్లు తెలిసింది. జ్వరపీడితులు మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మధిర, ఖమ్మంలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోయాయని, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స కోసం వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి విషజ్వరాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. విషజ్వరాలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వైద్య సిబ్బంది పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జ్వరపీడితుల్లో బొల్లెద్దు ప్రసాద్, చిన్నపుల్లయ్య, దేవదానం, బొల్లెద్దు మీరమ్మ, రెంటపల్లి విజయ, కిషోర్, సుంకర భాస్కర్‌రావు, వెంకట్రావమ్మ తదితరులు ఉన్నారు.


జ్వరపీడితురాలు

లారీ ఢీ కొని ఒకరి మృతి

మరొకరి పరిస్థితి విషమం

ములకలపల్లి(అశ్వారావుపేట): లారీ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని మధారం గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏన్కూరు మండలం రాజలింగాల గ్రామానికి చెందిన ఇర్పా వెంకన్న (45) పూసుగూడెం గ్రామానికి చెందిన రాజు అనే రైతు వద్ద జీతానికి ఉంటున్నాడు. వెంకన్నతో పాటు వడ్డెరామవరానికి చెందిన మరొక యువకుడు భూక్యా కుమార్ ఇద్దరు ఉదయాన్నే మేకలను మేతకోసం అడవి తోలుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో దమ్మపేట నుంచి ఎదురుగా వస్తున్న లారీ ఇద్దరిని ఢీ కొట్టింది. దీంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందగా, కుమార్‌కు తీవ్రంగా గాయాలై అస్వస్థతకు గురయ్యాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కుమార్‌ను వెంటనే పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరితో పాటుగా ఐదు మేకలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ డ్రైవర్‌ను బెదిరించి దోపిడీ

- రూ.30 వేల నగదు, సెల్‌ఫోన్ దోచుకెళ్లిన దుండగులు
- పెట్రోల్ బంక్‌లో చోరీకి యత్నం

నేలకొండపల్లి(పాలేరు): మండలంలోని తిరుమలాపురం గ్రామం వద్ద ఆగి ఉన్న లారీ డ్రైవర్‌ను బెదిరించి నగదు, సెల్‌ఫోన్, బ్యాగ్‌ను దుండగులు దోచుకెళ్లారు. అంతే కాకుండా అక్కడే ఉన్న పెట్రోల్ బంక్‌లో చోరీకి యత్నించారు. బంక్‌లో సీసీ పుటేజీ ఆధారంగా వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలాపురం గ్రామం లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ వద్ద రోడ్డు అవతల ఖమ్మం నుంచి కోదాడ వెళుతున్న లారీ డ్రైవర్ నిద్ర రావటంతో ఆదివారం తెల్లవారు జామున ఆపి నిద్రకు ఉపక్రమించాడు. 1.30 గంటల ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు లారీ వద్దకు వచ్చి డ్రైవర్‌ను లేపారు. కత్తులతో బెదిరించి అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తీసుకెళ్లారు. ఆ బ్యాగ్‌లో రూ.30 వేలు నగదు, సెల్‌ఫోన్, లారీకి సంబంధించిన లైసెన్స్, విలువైన వస్తువులు ఉన్నాయి. అంతటితో ఆగకుండా ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్‌లో చోరీకి యత్నించారు. చోరీకి అదునుగా లేకపోవటంతో బంక్‌లో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలలో పెట్రోల్‌ను, కొంత మెటీరియల్‌ను తీసుకెళ్లారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. బంక్‌లో ఉన్న సీసీ పుటేజ్‌ను చూస్తే ముగ్గురు దుండగులను గుర్తించే అవకాశం ఉంది. వరుస చోరీలతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఆన్‌లైన్ మోసం

ఖాతాదారుడి బ్యాంక్ నుంచి రూ.లక్ష డ్రా

ఖమ్మంక్రైం: ఆన్‌లైన్ ద్వారా ఓ ఖాతాదారుడు తన ఖాతా నుంచి లక్ష రూపాయలను డ్రాచేసిన వైనంపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పోలీసుల కథనం ప్రకారం బుర్హాన్‌పురానికి చెందిన చిన్ని నవీన్‌కుమార్ అనే వ్యక్తి ఆదివారం రాత్రి కూరగాయల మార్కెట్ వద్ద గల ఏటీఎం నుంచి రూ.5000 డ్రాచేసాడు. సోమవారం ఉదయం లేచి చూసేసరికి తన ఖాతాలో ఉన్న లక్ష రూపాయలు డ్రా అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. 16 సార్లు ఖాతా నుంచి నగదును డ్రా చేసినట్లు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఆన్‌లైన్ మోసాన్ని గుర్తించిన అతను టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంటల్లో పసిబాలుడి మృతి

కరకగూడెం(పినపాక): మండల పరిధిలోని పద్మాపురం పంచాయతీ నీలాద్రిపేట వలస గొత్తికోయ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సోడే మల్లయ్య అనే 7 నెలల పసిబాలుడు మృతిచెందాడు. వలస గొత్తికోయ గ్రామమైన నీలాద్రిపేటలో రాత్రి సమయంలో గ్రామస్తులు వెలుతురు కోసం మంటలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రమాదవశాత్తు ఆ మంటల్లో సోడె మల్లయ్య అనే బాలుడు పడిపోయాడు. వెంటనే బాలున్ని బయటికి తీసి నాటు వైద్యం అందించారు. సోమవారం ఉదయం విషయం తెలిసిన వెంటనే కరకగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించే ప్రయత్నం చేశారు. కానీ, అప్పటికే ఆ పసిబాలుడు మృతిచెందాడు.


బాలుడి మృతదేహం

ఇంజక్షన్ వికటించి మహిళ మృతి?

- అనాథలైన ఇద్దరు చిన్నారులు
- ఆస్పత్రి వద్ద గ్రామస్తుల ఆందోళన
- మృతురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం


విజయ మృతదేహం, (ఇన్‌సెట్) అనాథలైన చిన్నారులు


వైద్యుడితో వాగ్వాదానికి దిగిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

కారేపల్లి(వైరా): ఇంజక్షన్ వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన కారేపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారేపల్లి మండల పరిధి లోని పోలంపల్లికి చెందిన భూక్యా విజయ (40) వారం రోజులుగా జ్వరం వస్తుండటంతో స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రికి సోమవారం వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న నర్సు వెంకటరమణ బయోట్యాక్స్ అనే ఇంజక్షన్‌ను ఇచ్చింది. దీంతో విజయ ఒక్కసారిగా కుప్పకూలిపోయి 10 నిమిషాల వ్యవధిలోనే కాళ్లు చేతులు కొట్టుకొని మృతి చెందింది. ఆసుపత్రిలోనే రోగులను పరీక్షిస్తున్న ఎంబీబీఎస్ వైద్యుడు సామినేని రాఘవులు అపస్మారక స్థితిలో ఉన్న విజయను పరీక్షించి, చనిపోయినట్లు నిర్ధారించాడు. విషయం తెలుసుకున్న విజయ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని ఇంజక్షన్ వికటించడం వల్లే మృతి చెందిందని, వైద్యుడితో వాగ్వాదానికి దిగి ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నాలు చేసినా ఫలించలేదు.

దిక్కుతోచని స్థితిలో చిన్నారులు...

తల్లి మృతితో చిన్నారులు అనాథలయ్యారు. భర్త భూక్యా లక్ష్మణ్ 6 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి, తల్లి మృతి చెందటంతో ఇద్దరు కుమారులు దిక్కులేని వారయ్యారు. తల్లి మృతదేహం వద్ద దిక్కు తోచని స్థితిలో ఉన్న చిన్నారులను చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు.

చిన్నారుల పేరుమీద రూ.2 లక్షల పరిహారం

గ్రామ పెద్దలు వైద్యుడితో చర్చలు జరిపి చిన్నారుల పేరు మీద రూ.2 లక్షలు పరిహారం అందిస్తానని, ప్రస్తుతం దహన ఖర్చుల కింద రూ.20 వేలు అందిస్తానని పేర్కొనడంతో ఆందోళన విరమించారు. ఈ విషయమై వైద్యుడిని వివరణ కోరగా పేషంట్ విజయ బయోట్యాక్స్ 500 ఎంజీ అనే మందును బయట కొనుగోలు చేసి ఆసుపత్రిలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో ఆమె తనను సంప్రదించకుండా నేరుగా నర్సు వద్దకు వెళ్లింది. నర్సు రూ.10ల కొరకు తెలియకుండా విజయకు ఇంజక్షన్ చేసింది. ఇంజక్షన్ వేసిన తర్వాత ఆమె గుండె కండరాలు పట్టివేసి మృతి చెంది ఉండవచ్చు. ఆమె చనిపోయిన విధానం అంతుచిక్కకుండా ఉందన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

[illegible] జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.


సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు, రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు, రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	5,100	3,050
కందులు	4,380	3,800
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	5,000	2,500
మిర్చి తాలు	1,500	1,000
పత్తి	5,050	3,000

–ఖమ్మం, వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	133	156



పాడి-పంట

రైతు మిత్ర పురుగులు

పంటలకు మేలుచేసే కీటకాలు అనేకం

వేంసూరు: ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంటలు సాగు చేస్తున్న రైతులు..తమ పైర్లకు మేలు చేసే పురుగులను గుర్తించాలి. పురుగులు కనిపిస్తే చాలు ఇష్టారాజ్యంగా మందులు పిచికారీ చేయడం సరికాదు. అన్ని పురుగులు పైరుకు శత్రువులు కాదని గుర్తించాలి. తెగులు, చీడల గురించి అవగాహన పెంచుకొని, మేలు చేసే పురుగులను కాపాడుకోవాలి.

ఆరుద్ర పురుగు..



ఈ పురుగులు చిన్నగా, ఎరుపురంగులో ఉంటాయి. సుత్తిమెత్తగా ఉండి..మెరిసిపోతూ కనిపిస్తాయి. ఇవి వర్షాలు పడ్డప్పుడు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి. నేలను సారం చేస్తాయి. రైతులు ఇవి కనిపిస్తే ఎంతో శుభం కలిగినట్లు భావిస్తారు. నేలను సారం చేస్తాయి.

కందిరీగలు..



ఇవి మొక్కలో పరపరాగ సంపర్కానికి ఉపయోగపడి ఫలదీకరణం జరిగేలా సహాయపడతాయి. హానికరమైన చిన్న పురుగులు పంటపై పెట్టే గుడ్లను తినేసి, వాటి ఉధృతి తగ్గించడంతో పాటు పంటను రక్షిస్తాయి. బద్దె పురుగులను ఇష్టంగా తింటాయి.

గొల్లభామలు..



ఈ పురుగు ఆకుపచ్చగా ఉంటుంది. ఇది ముందు కాళ్లతో చిన్న పురుగులపై దాడి చేసి అకస్మాత్తుగా తినేస్తుంది. శనగ పచ్చ లద్దె పురుగులను తిని పంటకు మేలు చేస్తుంది.

గ్రౌండ్ బీటల్స్..



ఈ పురుగు గోధుమ లేదా నలుపు రంగు కలిగి మెరుస్తూ ఉంటుంది. ఇవిరాళ్ల కింద, దుంగలు, బెరడు, శిథిలాల కింద ఉంటూ రాత్రిపూట చీడ పురుగులు, లద్దె పురుగులు, నల్లిగుడ్లు, సగ్స్, నత్తలను తింటాయి.

తూనీగ..



తూనీగలు తమ కంటె చిన్నగా ఉండే కీటకాలను వేటాడతాయి. ముఖ్యంగా పంటలపై వాలిన ఈగలు, దోమలను తింటాయి.

వాన పాములు..



ఇవి మట్టిని తింటూ విసర్జిస్తాయి. భూమికి బలాన్నిస్తాయి. తోటల మొదళ్లలో వేస్తారు. పాదుల్లో వాన పాములు తిరుగుతుండటంతో మట్టి గట్టిపడకుండా ఉండి నీటిని భూమిలోకి త్వరగా ఇంకిపోయేలా చేస్తాయి.

తుమ్మెదలు..



ఇవి ఎక్కువగా వేసవి ప్రారంభంలో కనిపిస్తాయి. పంటను నష్ట పరిచే చిన్నచిన్న కీటకాలను, నత్తలను తింటాయి.

క్రైసోపా..



ఇవి లేత ఆకుపచ్చ లేదా గోధుమ రంగులో కనిపిస్తాయి. శరీరం కంటే రెక్కలు మూడు రెట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆఫిడ్స, మిలీబగ్స్, త్రిప్స్‌ను తింటాయి. పూర్తిగా ఎదిగిన లార్వాలైతే రోజుకు వంద కంటే ఎక్కువ కీటకాలను నాశనం చేస్తాయి.

చీమలు..



ఇవి పొలాల్లో తిరుగుతున్న పురుగులను పేనుబంక, పచ్చ దోమగుడ్లను తిని రైతులకు సాయం చేస్తాయి.

సాలె పురుగు..




ఈ పురుగులు పంట మొక్కలో గూళ్లు అల్లుతూ వీటి కంటె చిన్న పురుగులను, దోమలను, నల్లులను, లార్వాలను, రెక్కల పురుగులను తిని పంటను రక్షిస్తాయి.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705444235, 9705346733

నగరంలో గణేశ

ఖమ్మంకల్చరల్: జిల్లా కేంద్రంలోని వివిధ గణేష్ మండపాల్లో వినూత్న రీతిలో ఈ ఏడాది భారీ గణపతులను ప్రతిష్ఠించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు 10 నుంచి 22 అడుగుల వరకు ఎత్తు కలిగిన వివిధ రూపాల్లో ఉన్న లంబోదరులను ఏర్పాటు చేసి మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.



బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద..



గాంధీచౌక్‌లో..



ఆర్‌కేనగర్‌లో భక్తుల పూజలు



బొమ్మనసెంటర్‌లో..



రఘునాథపాలెం: చింతగుర్తిలో భక్తుల పూజలు



చెరువుబజారులో...



పంపింగ్‌వెల్‌రోడ్డులో..

న్యూస్‌బాక్స్

'భారత్ ఆటోటెక్' ట్రక్కు విడుదల



ట్రక్కును విడుదల చేస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: భారత్ ఆటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ఖమ్మంలోని శ్రీశ్రీసర్కిల్ వద్ద ఉన్న పియాజియో ఆటో అధీకృత డీలర్ షోరూంలో సోమవారం నూతన మోడల్ ఆటో ట్రక్కు వాహనాన్ని విడుదల చేశారు. పియాజియో ఆటో పోర్టర్ 700.. 4 వీలర్ వాహనాన్ని వినియోగదారుల కోసం తయారు చేశామని కంపెనీ సేల్స్ హెడ్ గురు రూపేంద్రనాథ్ తెలిపారు. ఆటోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ స్వర్ణలత విడుదల చేశారు. ఈ వాహనం 652 సీసీ ఇంజన్, డీజిల్ లీటర్‌కు 26 కిలోమీటర్ల మైలేజ్ వస్తుందని వివరించారు. కార్యక్రమంలో భారత్ ఆటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కేసా శ్రీకాంత్, జనరల్ మేనేజర్ జయరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె వాయిదా

ఖమ్మంమయూరిసెంటర్: సమానపనికి సమానవేతనం, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29, 30వ తేదీల్లో తలపెట్టిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మె వాయిదా పడినట్లు కార్మిక సంఘాల బాధ్యులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సింగు నర్సింహారావు, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి జి.రామయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ బాధ్యులు సీతారాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 7వ తేదీన కార్మిక సంఘాల నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు సానుకూలంగా స్పందించడంతో ఈ సమ్మెను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

ఈఓఆర్డీగా బాధ్యతలు చేపట్టిన నజ్మాసుల్తానా



బాధ్యతలు చేపడుతున్న నజ్మాసుల్తానా

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండల ఈఓఆర్డీగా నజ్మాసుల్తానా సోమవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. నాలుగు నెలల కిందట తీవ్ర అనారోగ్యం పాలై కోమాలోకి వెళ్లారు. పూర్తిస్థాయి చికిత్స అనంతరం కోలుకున్న తర్వాత సోమవారం ఎంపీడీఓ ఏలూరి శ్రీనివాసరావును కలిసి డీపీఓ ఆదేశాల మేరకు తిరిగి బాధ్యతలు చేపట్టారు.

ఘనంగా అయ్యంకాళి జయంతి

ఖమ్మంమామిళ్లగూడెం: దళిత, బహుజన ముద్దుబిడ్డ అయ్యంకాళి జయంతిని బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీవీవీ జిల్లా అధ్యక్షుడు కేవీ కృష్ణారావు అయ్యంకాళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జర్నలిస్టు కుటుంబానికి ఎంపీ చేయూత



చెక్కును అందిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద జర్నలిస్టు వైద్యానికి ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు రూ.50 వేల చెక్కును సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఖమ్మానికి చెందిన జర్నలిస్టు వంగూరి నాగేశ్వరరావు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో పూర్తిస్థాయిలో చికిత్స పొందలేకపోతున్నాడు. ఆయన ఇబ్బందులను ఇటీవల టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకత్వం ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన రూ.50 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. కాగా, ఎంపీకి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టెమ్జు జిల్లా అధ్యక్షుడు అడపాల నాగేందర్, జిల్లా నాయకులు కోలకాని నవీన్‌కుమార్, శ్రీనివాసరాజు, సాంబశివరావు, రామకృష్ణ, వీడియో జర్నలిస్టు యూనియన్ కార్యదర్శి అప్పలరాజు, కోశాధికారి నాగరాజు, యాకూబ్‌పాషా, శ్రీను పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

ఖమ్మంజెడ్పీసెంటర్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని, ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అఫ్రోజ్ సమీనా డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు నాగమల్లేశ్వరరావు, వీరబాబు, నర్సింహారావు, ఝాన్సీకుమారి, నాగరాజు, మహబూబ్ అలీ, సుభాషిణి, రంజాన్, రాజకుమారి పాల్గొన్నారు.

కేసు నమోదు

ఖమ్మంఅర్బన్: చంపుతానని బెదిరించారంటూ నగరంలోని పుట్టకోటకు చెందిన ఆర్.సైదులు అనే యువకుడు ఇచ్చిన ఫిర్యాదుపై సోమవారం అర్బన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ నాగేంద్రాచారి కథనం ప్రకారం.. పుట్టకోటకు చెందిన సైదులుకు నగరంలోని కొత్తగూడేనికి చెందిన పి.కృష్ణవేణితో 2012లో వివాహం జరిగింది. ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి 2013లో పెద్ద మనుషుల సమక్షంలో పత్రం రాసుకొని, సైదులు రూ.4 లక్షలు చెల్లించి విడాకులు తీసుకున్నాడు. కృష్ణవేణి మొదటి వివాహం నుంచి విడాకులు తీసుకోకుండానే తనతో పునర్వివాహం చేశారని ఆరోపించాడు. ఈ నెల 24న కృష్ణవేణి తండ్రి అనంతరాములు, బాబాయి మల్లేష్‌లు పుట్టకోటలో తన ఇంటిపై దౌర్జన్యానికి పాల్పడి బంధువులను చంపుతామంటూ బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఖమ్మం ఐబీ ఎస్ఈగా ధర్మ

ఖమ్మంఅర్బన్: ఖమ్మం ఐబీ సర్కిల్ ఎస్ఈగా ఉన్న మహేంద్రరాజు ఈ నెల 31న ఉద్యోగవిరమణ పొందనుండటంతో ఆయన స్థానంలో నల్లగొండ ఐబీ ఎస్ఈగా పని చేస్తున్న కె.ధర్మను ఖమ్మం ఎస్ఈగా బదిలీ చేస్తూ సోమవారం రాత్రి ఉత్తర్వులు వచ్చాయి.

మంగళవారం । ఆగస్టు । 29 । 2017 సాక్షి

రామయ్యకు వైభవంగా ముత్తంగి సేవ



పాల్గొన్న భక్తులు (ఇన్‌సెట్) స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: శ్రీసీతారామచంద్రస్వామి వారికి ముత్తంగి సేవను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలు పొదిగిన ప్రత్యేక వస్త్రాలను శ్రీ సీతారాముల వారికి ధరింప జేశారు. ప్రత్యేక వస్త్రధారణలో సీతారాములు శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం నిత్య కల్యాణం నిర్వహించారు. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారుజమున 4.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి నది నుంచి అర్చకులు, ఆస్థాన విద్యాంసుల మంగళవాయిద్యాల నడుమ తీసుకొచ్చిన పుణ్య జలాలతో భద్రునిగుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకీపై మేళతాళాల నడుమ గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో ఆశీనులు చేసిన స్వామివారికి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారికి కంకణధారణ, యజ్ఞోపవేత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణ గావించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలను స్వామి వారికి విన్నవించారు. అనంతరం మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు రామయ్యకు నిత్యకల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయాన్ని దర్శించుకున్న

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ


రామాలయంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు

భద్రాచలం: శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలోని ఎంపీల బృందం సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈఓ ప్రభాకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గర్భగుడిలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మవారు, అభయాంజనేయస్వామి వారి ఆలయాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారికి అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదే విధంగా స్వామివారి ప్రసాదాలను అందజేశారు. స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి వ్యక్తిగత కారణాలతో ఆలయాన్ని దర్శించుకోలేక పోయారు.

రామయ్యను దర్శించుకున్న ఐఏఎస్ అధికారి బింద్రా


రామాలయంలో ఐఏఎస్ అధికారి బింద్రా

భద్రాచలం: శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఢిల్లీకి చెందిన ఐఏఎస్ అధికారి జేఎస్ బింద్రా సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయాధికారులు ఆలయ మర్యాదల మేరకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

అన్నపురెడ్డిపల్లికి ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఇంటర్మీడియట్ జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ఆండ్రూస్


ఆండ్రూస్‌ను సన్మానిస్తున్న కళాశాల నిర్వాహకులు

సత్తుపల్లిటౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్నపురెడ్డిపల్లికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయని ఇంటర్మీడియట్ జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ధర్మవరపు ఆండ్రూస్ వెల్లడించారు. సత్తుపల్లిలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల రికార్డులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఐఈఓగా నాలుగు సంవత్సరాలు, ఆర్ఐఓగా రెండు సంవత్సరాల పాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించానన్నారు. ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న డీఐఈఓ ఆండ్రూస్‌ను కళాశాలల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు జి.వి.లింగారెడ్డి, పాలా ప్రవీణ్‌రెడ్డి, సత్యనారాయణ, ఎం.మహేంద్రారెడ్డి, ఎన్‌సీహెచ్ రామానుజాచార్యులు, జి.వీరారెడ్డి, శేషుబాబు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

SPOKEN ENGLISH
■Teaching English through Theatre art techniques @ Medha language theatre, Near NTR Statue, Bypass Road, Cell: 96182 98908, 08742 - 298989. [M-851938]

EDUCATION
■Complete B.Tech, Diploma, D/B Pharm, Any Degree, P.G., Ph.D., L.L.B., Inter, 10th in 6 months only, VJA. 9014122266 [B-581148]

■డైరెక్ట్:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597393]

ONE SITTING
■ Inter/Degree one sitting direct 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.ed/P.hd. Cont: 9966028640 [HA-529]

Real Estate

LEASE / RENT
■పెట్రోల్ బంక్‌లకై మెయిన్‌రోడ్ స్థలం / లీజు / అమ్మకానికి కలదు. కావాల్సిన వారు సంప్రదించండి: మరియు మేనేజర్లు కావలెను. ఖమ్మం. 9885141117. [M-855947]

HOUSE FOR SALE
■ఖమ్మం శ్రీసిటి గేటెడ్ కమ్యూనిటీ నందు 15 లక్షల నుండి అపార్ట్‌మెంట్, 21లక్షల నుండి ఇండిపెండెంట్ హౌజెస్, ఓపెన్‌ప్లాట్స్ కలవు. 90% బ్యాంక్‌లోన్. రెడీటూ ఆక్యుపై. 9966188886. [M-855949]

INDEPENDENT HOUSE
■ఖమ్మం బస్టాండ్ 3 కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్ వైపు అన్ని డెవలప్‌మెంట్ వెంచర్‌లో ఓపెన్‌ప్లాట్స్ అమ్మబడును. త్రిశూల్ డెవలపర్స్, ఖమ్మం. 9989314086. [M-855950]

Services

GOLD FINANCE
■మీ బంగారం బ్యాంకులలో గాని ఇతర ప్రైవేట్ సంస్థలలో గాని తాకట్టులో వుంటే విడిపించి, ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. 100% Genuine. సెల్: 9603941444. [M-851939]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

MARRIAGE SERVICES
■Kalyana'z మ్యారేజ్‌బ్యూరో ఈవెంట్ మేనేజర్. అన్ని కులముల వారికి మొదటి, రెండవ సంబంధములు కుదర్చబడును. అన్ని పార్టీలకు, ఫంక్షన్‌లకు ఈవెంట్ ఆర్గనైజ్ చేయబడును. 9966212571. [M-597753]

BUSINESS OFFER
■శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్: తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-617313]

OLDAGE HOME
■మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

న్యూమరాలజీ
■మనిషి జీవితంలో ఎంత సంపాదించినా అది గొప్ప పేరు కోసమే..! కానీ ఆ పేరు సరిగా లేకపోతే జీవితంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి ఉంటుంది. న్యూమరాలజీ ద్వారా మీ యొక్క పేరు కరెక్షన్ చేసుకుని అదృష్టరత్నం, రంగులు, పరిహారాలు తెలుసుకొని జీవితంలో గొప్ప పేరు ప్రఖ్యాతులను పొందండి ఫీజు: 1000 రూపాయలు. ఖమ్మం. 9966212571. [M-855948]

Wanted

■ఖమ్మంలోని 2-4 వీలర్స్ షోరూమ్‌లలో పని చేయుటకు కలెక్షన్, మార్కెటింగ్, కం॥ ఆపరేటర్స్, కో-ఆర్డి నేటర్స్, సర్వీస్ అడ్వైజర్స్, అకౌంటెంట్, రిసెప్షనిస్ట్ కావలెను. పాన్‌కార్డులు ఇప్పించబడును. 9866140489. [M-855899]

■ప్రముఖ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేయుటకు 300మంది యువతీ యువకులు కావలెను. జీతం: 15-25వేలు (ఇది కన్సల్టెన్సీ కాదు).ఖమ్మం. 9849990541. [M-597752]

■ఖమ్మంలోని ఆఫీస్‌నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, కం॥ ఆపరేటర్స్, CRO, సూపర్‌వైజర్స్, ఇంచార్జి, అకౌంటెంట్స్, క్యాషియర్స్, సె॥ గార్డ్స్ అర్జంట్‌గా కావలెను. ఖమ్మం. 9493067376. [M-855896]

■ఖమ్మంలోని ఇన్సూరెన్స్ ఆఫీస్‌నందు ఫైనాన్షియల్ అడ్వైజర్స్, టీమ్‌లీడర్స్, టెలి సూ॥వైజర్స్, సేల్స్ మేనేజర్స్, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్‌లు అర్జంట్‌గా కావలెను. ఖమ్మం. 9494988316. [M-855897]

■విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు కొత్తగూడెంలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్, కొత్తగూడెం ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-592]

సాక్షి క్లాసిఫైడ్స్
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
నాలుగు లైన్లకు రూ.: 220/- (Black & White)
అదనపు లైనుకు రూ.: 60/- మాత్రమే
వివరాలకు :
ఖమ్మం : 9010051880
9705444182
9010299957


సాక్షి ద్వారా మీ చిన్నారి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేయండి
కేవలం రూ. 500/- మాత్రమే

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

‘స్మార్ట్’గా ఇంటి వివరాలు..

పూర్తి కావచ్చిన జియో ట్యాగింగ్..

- రెండు నెలలుగా శ్రమిస్తున్న రెవెన్యూ శాఖ
- ‘భువన్ యాప్’లో నిర్మాణాలు చూసుకునే అవకాశం
- ఆన్‌లైన్‌లో అన్ని లావాదేవీలు నిర్వహించే వెసులుబాటు



భువన్‌యాప్‌లో నిర్మాణాలు ఇలా కనిపిస్తాయి..

ఖమ్మం: ‘మీ ఇల్లు ఎక్కడుంది? ఎలా ఉంది? ఎంత స్థలంలో కట్టుకున్నారు? మీ పన్ను వివరాలు ఎంత?’ ఇవన్నీ కేవలం మీ స్మార్ట్ ఫోన్‌లో చూసుకుని, ఎలాంటి లావాదేవీలైనా ఇట్టే చేసుకునే అవకాశం ఇప్పుడు ప్రజల వద్దకు అందుబాటులోకి వచ్చింది. ప్రతి నిర్మాణాన్ని ఆన్‌లైన్‌లో చూసేవిధంగా ‘భువన్ యాప్’ అనుసంధానం ప్రక్రియ కార్పొరేషన్‌లో పూర్తి కావచ్చింది. ఇప్పటికే 90 శాతం నిర్మాణాలను కార్పొరేషన్ సిబ్బంది జియో ట్యాగింగ్ ద్వారా భువన్ యాప్‌లోకి అనుసంధానం చేశారు. దీని ద్వారా ‘భువన్ యాప్’ డౌన్‌లోడ్ చేసుకున్న వారు ఆ ఇంటి నంబర్‌ను అప్‌లైచేస్తే వెంటనే దానికి సంబంధించిన వివరాలు పూర్తిగా వచ్చే వీలుంది.

రెండు నెలలుగా శ్రమ

భువన్ యాప్‌లోకి కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని నిర్మాణాలు జియో ట్యాగింగ్ చేయాలని, వాటి ఫొటోలను అప్‌లోడ్ చేయాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో రెండు నెలలుగా పూర్తిగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 62,398 నిర్మాణాలు ఉండగా ఇప్పటి వరకు 55,970 నిర్మాణాలు జియో ట్యాగింగ్‌ద్వారా భువన్ యాప్‌లోకి అనుసంధానం చేశారు. మరో 6,428 నిర్మాణాలను ప్రస్తుతం జియోట్యాగింగ్‌లోకి అనుసంధానం చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ మరో కొద్దిరోజుల్లో పూర్తి కావచ్చని కార్పొరేషన్ రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నారు.

కార్పొరేషన్ పరిధిలో జియో ట్యాగింగ్ వివరాలు..

మొత్తం నిర్మాణాలు	–	62,398
ఇప్పటి వరకు పూర్తయినవి	–	55,970
పూర్తి చేయాల్సినవి	–	6,428

జియో ట్యాగింగ్‌లో 33 మంది సిబ్బంది..

భువన్ యాప్ జియో ట్యాగింగ్ కోసం కార్పొరేషన్‌కు చెందిన 33 మంది సిబ్బంది పనిచేశారు. ఒక్కొక్కరికి 2500 నుంచి 2000 వేల నిర్మాణాలు జియో ట్యాగింగ్ చేసేందుకు అప్పగించారు. రోజుకు పది నిర్మాణాల వరకు జియో ట్యాగింగ్ చేయటంలో సిబ్బంది సఫలీకృతం కావడంతో ప్రస్తుతం భువన్ యాప్‌లోకి జియో ట్యాగింగ్ అనుసంధానం చేసే ప్రక్రియ పూర్తి కావచ్చింది. రానున్న రోజుల్లో ఎక్కడి నుంచైనా తమ నిర్మాణాల వివరాలు తెలుసుకునేందుకు, పన్నులకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు భువన్‌యాప్ ద్వారా సులభతరం కానుంది.

విద్యుత్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి


నివాళులర్పిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్:

ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమస్ఫూర్తితో ఉద్యమాలు సాగించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో బషీర్‌బాగ్ ఘటనలో మరణించిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉద్యమం ప్రజా పోరాటాల చరిత్రలో నెత్తుటి సంతకమని, ప్రపంచ బ్యాంక్‌కు సైతం దడ పుట్టించిన ఉద్యమమని పేర్కొన్నారు. ఆ ఉద్యమస్ఫూర్తితో ప్రస్తుతం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శివర్గ సభ్యుడు గుర్రం అచ్చయ్య, ఎం.నాగేశ్వరరావు, ఝాన్సీ, మంగతాయి, జగన్, సుభాన్, రాకేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

ప్రపంచ బ్యాంక్ ఆదేశాలను నిరసిస్తూ 2000లో జరిగిన బషీర్‌బాగ్ ఘటనలో మృతి చెందిన వారికి సీపీఐ నివాళులర్పించింది. ప్రభుత్వానికి, ప్రపంచ బ్యాంక్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు తాటి వెంకటేశ్వరరావు, సాంబశివారెడ్డి, మందా వెంకటేశ్వర్లు, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదివస్‌కు విశేష స్పందన


ఫిర్యాదులు వింటున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మంక్రైం: ప్రజా సమస్యలపై సోమవారం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బాధితులు తమ సమస్యలను కోరుతూ వినతిపత్రాలు అందించారు. ప్రధానంగా వ్యక్తిగత సమస్యలతోపాటు ఎక్కువ సంఖ్యలో భూవివాదం, ఆస్తి తగాదాలు, ఆర్థిక పరమైన సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. వృద్ధాప్యంలో తనను ఇల్లు కట్టుకోకుండా కొందరు అడ్డు పడుతున్నారని ఒకరు, సొంత సోదరులే తల్లి అని చూడకుండా కొడుతున్నారని ఒక మహిళ, తన మరిది తన వాటాకు రావాల్సిన భూమిని ఆక్రమించుకున్నాడని ఓ మహిళ, తన భూమిని కొంతమంది ఆక్రమించుకోన్నారని పలువురు ఫిర్యాదు చేశారు. స్పందించిన సీపీ.. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సదస్సులను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న ఏపూరి వెంకటేశ్వరరావు

ఖమ్మంమామిళ్లగూడెం: సావిత్రీబాయిపూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సదస్సులను విజయవంతం చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం మామిళ్లగూడెం సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు జంపాల కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 24న ఖమ్మం, అక్టోబర్ 22న వరంగల్, నవంబర్ 19న నల్లగొండ, జనవరి 3న హైదరాబాద్‌ల్లో సదస్సులు నిర్వహించాలని తీర్మానం చేశామని చెప్పారు. 90 శాతం ఉన్న బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. క్రిమీలేయర్ అన్ని వర్గాలకు వర్తింపజేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బొందిలి సత్యనారాయణ, రంగరాజు, రమాదేవి, ఉషారాణి పాల్గొన్నారు.

రైతు సమితుల పేరుతో టీఆర్ఎస్ కార్యకర్తలకు అధికారం



మాట్లాడుతున్న హేమంతరావు

ఖమ్మంమయూరిసెంటర్: రైతు సమన్వయ సమితుల పేరుతో అధికార టీఆర్ఎస్ సరికొత్త రాజకీయాలకు తెరలేపుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు ఆరోపించారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమితుల పేరుతో టీఆర్ఎస్ కార్యకర్తలను నామినేట్ చేసే పద్ధతికి స్వస్తి పలకాలన్నారు. అవసరమైతే అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారిని సభ్యులుగా నియమించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన కేసీఆర్ రైతు సమన్వయ సమితుల పేరుతో మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని, సమితులను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని చూస్తే సహించేదిలేదని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు కింద నీరు లేక నాలుగేళ్లుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాగర్ ఆయకట్టు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నాయని, వెంటనే వైద్య శిబిరాలు పెట్టి వ్యాధులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎస్కే జానీమియా, ప్రసాద్ పాల్గొన్నారు.

బీసీల రుణాలు వెంటనే మంజూరు చేయాలి


వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: బీసీలకు సంబంధించిన రుణాలను బీసీ కార్పొరేషన్ నుంచి త్వరితగతిన విడుదలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్‌ప్రతాప్ కోరారు. సోమవారం కలెక్టర్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉదయ్‌ప్రతాప్ మాట్లాడుతూ 2015–2016కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన వ్యక్తిగత రుణాలు, 11 ఫెడరేషన్లకు సంబంధించి ఎంపిక చేసిన 7 వేల మంది వ్యక్తులు, 150 సొసైటీలకు సంబంధించిన రుణాలు మూడేళ్లు గడుస్తున్నా విడుదల చేయలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రజక, నాయీబ్రాహ్మణ కులాలకు సంబంధించిన సొసైటీలకు ప్రభుత్వం ఏవిధంగానైతే ప్రత్యేక నిధులు కేటాయించిందో మిగిలిన ఫెడరేషన్లకు, సొసైటీలకు అదేవిధంగా కేటాయించాలని కోరారు. వినతి అందించిన వారిలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మద్దిశెట్టి సామెల్, రాష్ట ఉపాధ్యక్షుడు పిట్టల వెంకటనర్సయ్య, నాయకులు వరదరాజు, వీరంరాజు, మురళి, మధుసూదన్ రావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, బ్రహ్మం, ఆసిఫ్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశాగమన శుభాకాంక్షలు



మలేషియాలో జరిగిన 7th ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటె ఛాంపియన్‌షిప్ గోల్డ్‌మెడల్ సాధించిన V. విశ్వాస్‌రెడ్డి మరియు వినోద్ (Coach) విజయవంతంగా నేడు స్వదేశానికి విచ్చేయుచున్న శుభవేళ వారికివే మా హార్దిక స్వాగత సుమాంజలులు.

అభినందనలతో... BLOSSOM KIDS SCHOOL కాల్వఒడ్డు, ఖమ్మం.

శ్రీ రక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం.

తల్లిదండ్రులు : వి. క్రిష్టారెడ్డి–కృష్ణవేణి

వి. కరుణాకర్ రెడ్డి | కె. గోవర్ధన్‌రెడ్డి
వి. అజయ్‌రెడ్డి | టి. అభి
వి. విజయ్‌రెడ్డి | యం. అశోక్‌రెడ్డి
కె. మంజుల | జి. నాగిరెడ్డి

Srikanth Media/9052040909

| మంగళవారం |
ఆగస్టు | 29 | 2017

తెలుగు భాష మధురమైన అమృతభాండం. మాట్లాడేందుకు ఎంతో సరళంగా ఉంటుంది. 2008లో కేంద్ర ప్రభుత్వం మన భాషకు ప్రాచీన హోదా కల్పించింది. ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషల్లో తెలుగు 15వ స్థానంలో ఉండగా, దేశంలో మూడో స్థానంలో ఉంది. తెలుగు భాషకు మూలం సంస్కృతం. మన భాష దాదాపు 70 శాతం వరకు సంస్కృతాన్ని పోలి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 74 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

❖ అమృత భాండం...అచ్చ తెలుగు..! ❖ మన భాషను కాపాడుకుందాం
❖ నేడు తెలుగు భాషా దినోత్సవం



తెలుగు భాష చిహ్నాలు

"తేనెలొలికేభాష... తెలుగు.!
అమ్మదనం నిండిన కమ్మనైనభాష... తెలుగు..!
యాబది ఆరు అక్షరాల రత్నమాల...తెలుగు...!
ఏదేశమేగినా నీ ఆత్మబంధువు..... తెలుగే..!!

"అమ్మ–నాన్న, పెద్దమ్మ–పెద నాన్న, అమ్మమ్మ–తాతయ్య.. అచ్చ తెలుగు పిలుపులు.. ఆత్మీయత, అనురాగాలకు ప్రతీకలు. మరే భాషలోనూ ఆ మాధుర్యం దొరకదు. అందుకే మనం అచ్చ తెలుగులోనే మాట్లాడుదాం.మన పిల్లల్ని మాట్లాడిద్దాం."



తెలుగు భాషను కాపాడుకుందాం

అన్ని భాషల కంటే తియ్యనైనది తెలుగు భాష. కానీ మన భాషను నిర్లక్ష్యం చేస్తున్నాం. ఇప్పటికైనా మాతృ భాషను పరిరక్షించుకునేందుకు సంసిద్ధులవుదాం. ఇంగ్లిష్ భాష మోజులో మన భాషను మరిపోయి విష సంస్కృతికి తెర లేపుతున్నాం. తెలుగు భాషలోని కమ్మదనాన్ని తరతరాలకు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

–ఎస్: చంద్రమోహనాచారి,
తెలుగు భాషా పండితులు

మమకారం చూపాలి

పుట్టుకతో వచ్చిన తెల భాష. భావ వ్యక్తీక ఎంతైనా అవసరం. మాట్లాడే మనందరం తెలుగ కారం పెంచుకోవాలి. ఇంట్లో లు పిల్లలకు తెలుగు విశి రించాలి. తెలుగు భాష చరి లకు తెలియజెప్పాలి. తెల మమకారం పెంచాలి.

–బి.రాజు,
ఉపాధ్యాయుడు



మాతృభాష మాధుర్యమెంతో

చుంచుపల్లి: క్రీస్తు పూర్వ ఐతరేయ బ్రాహ్మణంలో జాతి పరంగా ఈ తెలుగును ఉపయోగించారు. తెలుగును మొదట తెనుగుగా పిలిచేవారు. అది తర్వాత రూపాంతరం చెంది తెలుగుగా మారింది. ఆంధ్రదేశంలో క్రీస్తుపూర్వం 7వ శతాబ్దం నుంచే అచ్చ తెలుగు గ్రంథాలు అందుబాటులోకి వచ్చాయి. నన్నయ్య కాలం నుంచి తెలుగులో ఇంకా ఎక్కువ రచనలు వచ్చాయి. తెలుగు భాష శాతవాహనుల కాలంలో, ఇక్ష్వాకుల కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిందని చెపుతారు.

ప్రమాదపుటంచుల్లో తెలుగు భాష

ప్రపంచంలో లిపి ఉన్న భాషలు దాదాపు 700 వరకు ఉన్నాయి. అందులో 300 వరకు మాతృభాషలు కనుమరుగయ్యాయి. ఇంకా 200 భాషలు ప్రమాదపుటంచుల్లో ఉన్నాయి. అందులో మన తెలుగు భాష కూడా ఉంది. ఈ తరుణంలో మనం మన భాషను నిర్లక్ష్యం చేస్తే భాషను దూరం చేసుకుని భాష ద్రోహులుగా మిగిలిపోతాం. అందుకే మనమందరం తెలుగులోనే మాట్లాడుదాం. తెలుగును కాపాడుకుందాం. మన ముందు తరాలవారికి తెలుగు గురించి తెలియపరుద్దాం.

పిల్లలోల్ ఆసక్తి పెంపొందించాలి

ప్రస్తుతం పదోతరగతి ఇంగ్లిష్ మీడియం పి వాక్యం కూడా తెలుగులో తప్పులు లేకుండా రా మనం మన పిల్లలను మమ్మీ–డాడీ అనే సంస –నాన్న అనే సంప్రదాయాల వైపునకు మరల్చ త్యాన్ని చదవాలి. పిల్లలతో చదివించాలి.

తెలుగు సాహిత్యంలో 'సిద్ధారం' సుగంధా



వేమన, దాశరథి శతావధాన అవార్డులు అందుకుంటున్న చిన్నారులు





ప్రశంస పత్రాలతో చిలకా రాహుల్, జి. యామినిశ్రీ

సత్తుపల్లిరూరల్: కథ, కవిత, గేయం, పద్యం, నవల.. ఇలా తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నాయి. పద్య సాహిత్యంలో శతక సాహిత్యం ఒక భాగం. శతక పద్యాలను కంఠస్థం చేస్తే పిల్లలలో జ్ఞాపక శక్తి పెరుగుతుంది. రాయగా రాయగా లేఖనంలో తప్పులు సవరించుకుంటారు. విద్యార్థులకు చక్కని దస్తూరి అలవడుతుంది. శతక పద్యాలు నేర్చుకోవడం వల్ల ఇన్ని ప్రయోజనాలున్నాయి. సత్తుపల్లి మండలంలోని సిద్ధారం యూపీఎస్ విద్యార్థులు ఐదేళ్లుగా మాతృభాషకు వన్నెలద్దుతున్నారు. అవధాన ప్రక్రియలు నిర్వహిస్తూ ఆరుసార్లు రికార్డులు సృష్టించారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యారు.

- తోటకూర భవాని, తోటకూర విజయలక్ష్మి దాశరథి శతకాన్ని సంపూర్ణంగా నేర్చుకున్నారు. 100 మంది విద్యార్థులు పృచ్ఛకులుగా ఉన్నారు.
- గోళ్లమూడి నాగవంశి, చింతకాయల శ్రీలత వేమన శతకంలోని 100 పద్యాలు కంఠస్తం చేశారు. 100 మంది విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ పద్యధారణ శతావధానాన్ని నిర్వహించి రికార్డు సాధించారు.
- చిలకా రాహుల్ వేమన శతకంలో 100 పద్యాలు కంఠస్తం చేసి 8 నిమిషాలలో అప్పగించారు. అప్పటి వరకు ఉన్న 12 నిమిషాల రికార్డును అధిగమించి తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు.
- గోళ్లమూడి నాగవంశి వేమన శతకం, సుమతి శతకం, కృష్ణశతకం, దాశరథి శతకం, కుసుమశతకం.. ఐదు శతకాలలో 505 పద్యాలు ధారణ చేసి వరుసగా అప్పగించాడు. పద్య పఠనంలో ఇది ఒక రికార్డు.
- చింతకాలయ శ్రీలత తాత చెప్పిన కథలు పుస్తకంలోని 50 కథలు, 50 పద్యాలు కంఠస్తం చేసి 8 మంది పృచ్ఛకులతో పద్య కథావధానం చేసింది. ఇదొక నూతన ప్రక్రియ.



వేమన శతక పఠనం అవార్డుతో యామినిశ్రీ

- గద్దల యామినిశ్రీ వేమన శతకంలో కంఠస్తం చేసింది. చివరి పద్యం చివరి భించి మొదటి పద్యం మొదటి వాక్య నుంచి చివరు వరకు 400 వాక్యాలు అ వయసుగల యామినిశ్రీ పద్య పఠ రికార్డు సాధించింది. పలువురి భా ప్రశంసలు పొందింది.

మాతృభాషకు చిన్నారుల నీ



మాతృభాషల్లో ఈ సిద్ధారం యూపీఎస్ చిన్నారులు ఎంతో ప్రతిభ చూపుతున్నారు. శతక పద్యాలతో ఆరు సార్లు తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించడమంటే మామూలు విషయం కాదు.

–బి.రాములు,

పఠన లేఖన నైపుణ్యాలు సా



శతక పద్యాలు చదవడం, రాయడం ద్వారా మాతృ భాషలో వీరు చక్కని పఠన, లేఖన నైపుణ్యాలు సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన సిద్ధారం యూపీఎస్ హెచ్ఎం బి.మధుసూదన్‌రాజు, మాదిరాజు మాలతి, పాఠశాల ఉపాధ్యా నీయులు.

–ఎన్.రాజేశ్వరరావు, కాంప్లెక్స్ హె

క్రీడాజ్యోతులు

నేడు అంతర్జాతీయ ఆటల దినోత్సవం

క్రీడాకారులు ఉమ్మడి జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలు దాటిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకాలు సాధిస్తున్నారు. బ్యాడ్మింటన్, సిమ్మింగ్, బాక్సింగ్, కరాటే పోటీ ఏదైనా.. సత్తా చాటుతున్నారు. ప్రథములుగా నిలుస్తున్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల నుంచి దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతున్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఫణీంద్ర ప్రతిభ



మధిర: మధిర పట్టణానికి చెందిన ఫణీంద్ర అండర్–14, అండర్–16 విభాగాల్లో అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాడు. 2012–13లో అండర్–14 విభాగంలో కరీంనగర్‌లో జరిగిన 100మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు. వరంగల్‌లో జరిగిన షాట్‌పుట్ విభాగంలో బంగారుపతకం కైవశం చేసుకున్నాడు. మధిరలో జరిగిన మొట్టమొదటి తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో క్రీడల విభాగంలో ప్రభుత్వం నుంచి రూ.10,116 నగదు ప్రోత్సాహకం, ప్రశంసపత్రం అందుకున్నాడు.

పరుగుల వీరుడు.. హనుమంతుడు



సాధించిన గోల్డ్ మెడల్స్‌తో హనుమంతరావు

కొత్తగూడెంటౌన్: పరుగుపందెం పోటీలు ఎక్కడ నిర్వహిస్తే అక్కడ హనుమంతుడుంటాడు. పతకం పట్టుకెళ్తాడు. రుద్రంపూర్(కొత్తగూడెం)కు చెందిన బి హనుమంతరావు 13సార్లు జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించాడు. పలువురి ప్రశంసలు పొందాడు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో ఓఎస్‌డీ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అంతర్జాతీయస్థాయిలో పతకం సాధించడమే తన లక్ష్యమని పేర్కొంటున్నాడు. 2002, 2003, 2005, 2006, 2017 సంవత్సరాల్లో అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. 2005లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్–19 విభాగంలో పుణేలో జరిగిన 4,400 మీటర్ల పరుగు పందెంలో 2వ స్థానంలో నిలిచాడు.

స్విమ్మింగ్ ధనుష్



పుణేలో జరిగిన ఈత పోటీల్లో పాల్గొన్న ధనుష్‌రెడ్డి

ఖమ్మంరూరల్: ముదిగొండ మండలం మాధారం గ్రామానికి చెందిన మోర్తాల ధనుష్‌రెడ్డి ఈత పోటీల్లో జాతీయస్థాయిలో జిల్లా ఖ్యాతి చాటుతున్నాడు. రెండు నెలల క్రితం ఖమ్మంలో నిర్వహించిన ఈత పోటీల్లో పాలేరు నుంచి ఖమ్మం వరకు 45 కిలో మీటర్లు ఏడున్నర గంటల్లోనే చేరుకుని ఆసియా ఖండంలోనే ప్రథముడిగా నిలిచాడు. రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో జరిగిన 100మీటర్ల ఫ్రీస్టైల్ నెగ్గి మరో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. గతంలో జూనియర్, సబ్‌జూనియర్ పోటీల్లో 200 మీటర్లు, 50మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు. ఈఏడాది వచ్చే సెప్టెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు చండీగఢ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ప్రస్తుతం ధనుష్ హైదరాబాద్‌లోని ఓ ప్రవేట్ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు.

'స్వర్ణ' గిరిపుత్రుడు.. శివప్రసాదరాజు



పతకాలతో శివప్రసాదరాజు

మణుగూరురూరల్: మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన గిరిపుత్రుడు జె. శివప్రసాదరాజు స్థానికంగా ఒక దుకాణంలో పనిచేస్తూ జాతీయస్థాయిలో స్వర్ణం సాధించాడు. మాస్టర్స్ అథ్లెటిక్స్ పోల్‌వాల్ట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి సింగపూర్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కానీ అక్కడకు వెళ్లే ఆర్థిక స్థోమత లేక అంతర్జాతీయస్థాయిలో తన ప్రతిభ చాటుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నాడు. జాతీయస్థాయిలో ప్రతిభ చాటేందుకు స్థానిక ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సహకరించిందని తెలిపాడు.

స్వర్ణపతక ధారి సుధాకర్..

పరుగుపందెంలో 11 స్వర్ణ, 4 రజత, 4 కాంస్య పతకాలు



సీహెచ్ సుధాకర్

ఖమ్మంస్పోర్ట్స్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం వడ్డేగూడేనికి చెందిన సీహెచ్ సుధాకర్ పరుగు పందెంలో 19 పతకాలు సాధించాడు. 11 స్వర్ణ పతకాలు, 4 రజత, 4 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. సుధాకర్ డిగ్రీ ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాలలో పూర్తి చేశాడు. ఇప్పటివరకు రెండు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించగా దాదాపు 40 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి 19 పతకాలు తీసుకొచ్చాడు. 2016లో కోయంబత్తూర్‌లో జరిగిన జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రంనుంచి ప్రాతినిధ్యం వహించిన సీహెచ్. సుధాకర్ అండర్–20విభాగంలో 100 మీటర్ల పరుగులో స్వర్ణ పతకం, 4''100 రిలేలో కాంస్య పతకం దక్కించుకున్నాడు. తమిళనాడురాష్ట్రం కోయబత్తురులో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాపియన్‌షిప్‌లో 100 మీటర్లు పరుగులో స్వర్ణ పతకం దక్కించుకోవడమే కాకుండా ఉత్తమ టైమింగ్ చేయడం విశేషం. 2017లో జూలైలో భువనేశ్వర్‌లో జరిగిన ఆసియాన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి 4''100 రిలేలో పాల్గొన్నాడు. 2013 నుంచి సుధాకర్ విజయప్రస్థానంలో పతకాల పరంపర కొనసాగుతూనే ఉంది.

బ్యాడ్మింటన్ ఆణిముత్యం పవన్‌కృష్ణ



టి.పవన్‌కృష్ణ

ఖమ్మంస్పోర్ట్స్: ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి పవన్‌కృష్ణ బ్యాడ్మింటన్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాడు. అండర్–15, 17 కేటగిరీల్లో ఎన్నో మైలురాళ్లు దాటాడు. 2016లో బిహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. 2016 డిసెంబర్‌లో కర్నాటక రాష్ట్రం ఉడిపిలో జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. 2015లో జమ్ము కాశ్మీర్‌లో జరిగిన జాతీస్థాయి పాఠశాలల అండర్–14 విభాగంలో సింగిల్స్‌లో స్వర్ణ పతకం సాధించాడు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న టి. పవన్‌కృష్ణ హైదరాబాద్‌లోని గోపీచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. తన తల్లితండ్రుల ప్రోత్సాహం వల్లే ఈస్థాయికి ఎదిగినట్లు పవన్‌కృష్ణ తెలిపారు.

అర్జీల పరిష్కార వేగం పెంచాలి

కలెక్టర్ లోకేష్‌కుమార్



కలెక్టర్‌కు ఫిర్యాదులు అందజేస్తున్న దృశ్యం

ఖమ్మంసహకారనగర్: ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి, జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ డీఎస్.లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి (గ్రీవెన్స్)లో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు. కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ హన్మంతు కొడింబా, డీఆర్వో శివ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ మారుపాక నాగేష్, డీఆర్డీఓ మురళీధర్‌రావు పాల్గొన్నారు.

ఫిర్యాదుల్లో కొన్ని

- బోనకల్ మండలం రాపల్లిలో పంట కాల్వను పాటిబండ్ల అప్పారావు అనే వ్యక్తి దౌర్జన్యంగా పూడ్చివేశారని, పునర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు తోట శ్రీనివాసరావు, తోట హన్మంతరావు, కళావతి, టి.పుల్లారావు, ఎం.శ్రీనివాసరావు విన్నవించారు.
- ఖమ్మంలో గుర్తింపు లేకుండా నడుస్తున్న రాయల్ అగ్రికల్చర్ కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు చింతల రమేష్, తాళ్ల నాగరాజు, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ సాధన సంఘం జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్, ధరావత్ ప్రభాకర్, బాగం హేమంత్ కోరారు.
- బీసీ కార్పొరేషన్ రుణాలను పంపిణీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్‌ప్రతాప్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మద్దిశెట్టి సామేలు, బ్రహ్మం, మధు, పర్సగాని నాగేశ్వరరావు, షేక్ ఆనీఫ్, వెంకటేశ్వర్లు కోరారు.
- అసంఘటిత కార్మికులైన టూ విలర్స్ మెకానిక్, కారు మెకానిక్‌లకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలని ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్స్ మెకానిక్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంగాల కొండల్‌రావు, లింగనబోయిన మురళీ తదితరులు విన్నవించారు.
- కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామంలో ఉమ్మడి దేవరపల్లి సబ్ మేజర్ కాల్వను చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన మేకల రామారావు పూడ్చి వేశాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన కె.రమేష్ ఫిర్యాదు చేశాడు.
- రజకులకు రుణాలు మంజూరు చేయాలని కోరుతూ ది వాషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి రేగళ్ల కొండల్, నాయకులు పగిళ్ళ శ్రీను, దుంపటి నగేష్, మామిడాల నాగరత్నం, మిట్టపల్లి గణేష్‌లు విన్నవించారు.
- ఏన్కూరు మండలం అరికాయలపాడులో డబుల్ బెడ్‌రూంలు నిర్మించేలా చూడాలని ఆ గ్రామ సర్పంచ్ పార్వతి స్థానికులు మీరాన్‌బీ, ముత్యం, సుజాతలతో కలిసి విన్నవించింది.
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంకు చెందిన పొన్నెకంటి నారాయణ తమకు సంబంధించిన 38కుంటల భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి కౌలుకు తీసుకొని ఆయన పేరు మీదకు మార్చుకున్నాడని,తమ భూమిని తమకు మార్చేలా చూడాలని విన్నవించారు.

పిలిచి బస్సు ఎక్కించండి

ఆర్టీసీ డీవీఎం జగన్



మాట్లాడుతున్న డీఎం సూర్యనారాయణ

ఖమ్మంమామిళ్లగూడెం: ప్రయాణికులకు పిలిచిబస్సు ఎక్కించే కార్యక్రమం వారం పాటు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీవీఎం జగన్ తెలిపారు. సోమవారం ఖమ్మం బస్‌స్టాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉదయం 8గంటల నుంచి బస్‌స్టాండ్‌లో కండక్టర్లకు, టీమ్ డ్రైవర్లకు అవగాహన కల్పించామన్నారు. దీని వల్ల చదువురాని వారికి, బస్సులకు ఉన్నబోర్డు దూర ప్రయాణికులకు కన్పించని వారిని పిలిచి ఎక్కించడం, అలాగే దిగే స్టేజీల వద్ద ప్రయాణీకులను పిలిచి దింపడం జరగుతుందని వివరించారు. దీని వల్ల ప్రయాణీకులకు దగ్గరై ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. కంట్రోలర్ స్థాయి నుంచి రీజినల్ మేనేజర్ వరకు ప్రతీ జనరేటింగ్ పాయింట్‌లో (ఖమ్మం బస్‌స్టాండ్, ఇల్లెందు క్రాస్‌రోడ్, వైరా, తల్లాడ, ఏన్కూర్, జూలూరుపాడు, పాల్వంచ, భద్రాచలం)లో ఉదయం 8 నుండి సాయంత్రం 6గంటల వరకు కండక్టర్లకు కౌన్సెలింగ్ చేస్తామని వివరించారు. 29న ఇల్లెందు, 30న కోదాడ, 31న బోనకల్లు, సెప్టెంబర్1న సూర్యాపేట, 2న ఖమ్మం బస్‌స్టాండ్‌లో వివరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం డీఎం సూర్యనారాయణ, ఆర్‌బిఎస్ రవి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్‌లో సైన్స్ టాలెంట్ టెస్ట్

ఖమ్మంజెడ్పీసెంటర్: విజ్ఞాన భారతి, ఎన్‌సీఆర్‌టీ, విజ్ఞాన్ ప్రసార్ న్యూఢిల్లీ సంయుక్తంగా నంవబర్‌లో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మీబాయి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టెస్ట్ 2 విభాగాలుగా నిర్వహిస్తారని, ఆరు నుంచి 8 వ తరగతి వరకు జూనియర్ గ్రూప్‌గా, 9నుంచి 11 వ తరగతి వరకు సీనియర్ గ్రూప్‌గా విభజిస్తారని తెలిపారు. పరీక్షఫీజు రూ.100 ఉంటుందని ప్రయివేటు, ప్రభుత్వ విద్యార్థులు పరీక్షలకు అర్హులన్నారు. ఈ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహించడం జరుగుతందని, విజేతలకు జిల్లా, రాష్ట్ర, జోనల్ లెవల్ అవార్డు ఇస్తారని చెప్పారు. పూర్తి వివరాలకు 9948561761 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

వేధింపులు మానుకోవాలి

ఏఈఈ మృతి పట్ల పీఆర్ ఇంజనీరింగ్ అధికారుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఖమ్మంజెడ్పీసెంటర్: అధికారులు వేధింపులు మానుకోవాలని సోమవారం సాయంత్రం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ జిల్లా కన్వీనర్ ఎన్.శంకర్ మాట్లాడారు. ఆసిఫాబాద్ ఏఈఈని ఈఈ కులం పేరుతో దూషించడం వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. కులం పేరుతో దూషించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఈఈ కుటుంబ ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాంబయ్య, డిఈ నవీన్‌కుమార్, మహేష్‌బాబు, రోశయ్య, రామానుజ స్వామి, ఏఈలు రాంబాబు, కృష్ణారావు, వేణుగోపాల్, జయలక్ష్మీ, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

కామేపల్లి(ఇల్లెందు): మండల పరిధిలోని జాస్తిపల్లి గ్రామంలో ఓ వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్సై జి.రంజిత్‌కుమార్ తెలిపిన మేరకు జాస్తిపల్లికి చెందిన వివాహితపై అదే గ్రామానికి చెందిన నంద్రు సురేష్ మూడు రోజుల క్రితం అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. వివాహిత ఫిర్యాదు మేరకు సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ఖమ్మంక్రైం: నగరంలోని ఓ వ్యభిచార గృహంపై పోలీసులు సోమవారం దాడి నిర్వహించారు. టూటౌన్ పరిధిలోని మామిళ్లగూడెంలో ఓ మహిళ కొంతకాలంగా వ్యభిచారం నడుపుతోంది. విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడిచేసి ఇద్దరు మహిళలు, ఇద్దరు విటులను అరెస్ట్‌చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సర్వయ్య తెలిపారు.

సమస్యను గుర్తించాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

- 9న జరిగే జీఎస్టీ సమావేశంలో పరిష్కరిస్తాం
- గ్రానైట్ అసోసియేషన్ దీక్షను విరమింపజేసిన బీజేపీ నేతలు


ఖమ్మం అర్బన్: గ్రానైట్ కార్మికుల ఎదుర్కొంటున్న జీఎస్టీ సమస్యను గుర్తించామని, త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బిజేపీ నాయకుడు ఎంవీఎస్ఎస్ ప్రబాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎం.ధర్మారావు తెలిపారు. గ్రానైట్‌పై విధించిన జీఎస్టీని 28 నుంచి 5 శాతానికి తగ్గించాలని మూడు రోజులుగా ఖమ్మంలో గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది మంది ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరానికి వచ్చిన బీజేపీ నాయకులు దీక్షను విరమింపజేసి ఆనంతరం జరిగిన సభలో మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రానైట్ యజమానుల సమస్యను గుర్తించామని అన్నారు. ఈ సమస్యకు శ్యాసతమైన పరిష్కారం చూపించడానికి వచ్చామని అన్నారు. 9న జరిగే జీఎస్టీ సమావేశంలో ప్రధానంగా గ్రానైట్, ప్లాస్టిక్‌కు ఉపయోగించే పైబర్, డ్రిప్ట్ ఇరిగేషన్ సామాన్లు, టైల్స్‌పై విధించిన జీఎస్టీలో పన్ను మార్పుపై ప్రత్యేక ఏజెండాగా తీసుకోబోతుందన్నారు. గ్రానైట్‌పై రాష్ట్రంలో ప్రధానంగా 10 జిల్లాల్లోని లక్షలాది మందికి ప్రధాన ఆధారంగా ఉందన్నారు. జీఎస్టీపై తీసుకున్న నిర్ణయాలు మార్పులు చేసుకునే వేసులు బాటు కూడా ఉందని ఆ నాడే ప్రధాని మోడీ ప్రకటించారని గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారావు మాట్లాడుతూ.. ఇండస్ట్రీని కాపాడడానికే తాము వచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లాగ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి మధుసూధన్‌రావు మాట్లాడుతూ.. తమ బాధలను అనేక సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అనేక కష్ట నష్టాలను అనుభవిస్తూ పరిశ్రలను కొనసాగిస్తున్నట్లు ఇలాంటి తరుణంలో జీఎస్టీ పెద్ద భారంగా మారిందని అన్నారు. అందుకే ఈ దీక్షకు దిగినట్లు తెలిపారు. గ్రానైట్ అసోసియేషన్ అధినేత వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. తమ ఆందోళను ఇప్పటికైనా గుర్తించి బీజేపీ ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. దీక్షకు దిగిన మాజీ అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రవికుమార్, తమ్మినేని వెంకటరావు, జొన్నల గడ్డ రవికుమార్, బాలాజీ ప్రసాద్, పాటిబండ్ల యుగంధర్, నజీర్, కనకమేడల సత్యనారాయణ, ఆశోక్ కోఠారిలకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సన్నే ఉదయ్‌ప్రతాప్, రాష్ట్ర నాయకుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు,ఎస్‌కె ఖాసీం, నరేందర్, తమ్మినేని క్రిష్ణయ్య, నాయకులు మంకెన శేఖర్, వాసిరెడ్డి రవికుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు పలువురి సంఘీభావం

ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యజమానులు చేపట్టిన దీక్షకు ఆదివారం పలువురి సంఘీభావం తెలిపారు. వారిలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్‌కుమార్, సండ్ర వెంకటవీరయ్య, సీపీఐ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి భాగం హేమంతురావు, జానిమీయా, క్లెమైంట్, ఈఫ్టూ జిల్లా కార్యదర్శి జి.రామయ్య, ఎ.రామారావు, విప్లవకుమార్ ఉన్నారు. దీక్షకు మద్దతుగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రదానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.


రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.





వీవీపీ2: ఆదిత్య: ఏ/సీ (ఖమ్మం), 11.00, 2.30, 6.30, 9.30, **ఫిదా:** వినోద, 11.00, 2.30, 6.30, 9.30, **జయ జానకీ నాయక:** శ్రీతిరుమల ఏ/సీ (ఖమ్మం), 11.00, 2.30, 6.30, 9.30, **వివేకం:** కిన్నెరసాని, (ఖమ్మం) 11.30, 2.30, 6.30, 9.30: **అర్జున్‌రెడ్డి:** నర్తకి ఏ/సీ (ఖమ్మం), 11.15, 2.30, 6.15, 9.30, **నేనే రాజు నేనే మంత్రి :** శ్రీనివాస ఏ/సీ (ఖమ్మం), 11.15, 2.30, 6.15, 9.30, **ఆనందో బ్రహ్మ :** శ్రీ సుందర్ మ్యాక్స్, 11.15, 2.30, 6.30, 9.30



అపరిశుభ్రంగా పాఠశాల

రమణగుట్టలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అపరిశుభ్రతకు నిలయంగా మారింది. అసలే గుట్టపై భాగంలో ఉన్న ఈ పాఠశాల రాళ్ల మధ్య ఉంది. దిగువ భాగంలో చెట్లు చిట్టడవిని తలపిస్తున్నాయి. గుట్టల మధ్య ఉన్న ఈ పాఠశాలలో పిచ్చిమొక్కలు బాగా పెరిగాయి. పాఠశాల గదులకు ఆనుకొని చెత్త ఉండటం వల్ల విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. కనీసం స్వచ్ఛభారత్‌లో భాగంగానైనా ఉపాధ్యాయులు కానీ, స్థానికులు కానీ పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తను తొలగించిన దాఖలాలు లేవు. వర్షాకాలంలో ఈ ప్రాంతమంతా విష పురుగులు సంచరిస్తుంటాయని స్థానికులు చెబుతున్నారు.

ఖమ్మంజెడ్పీసెంటర్:

Zone Guide

నేత్రదానం



ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం విజయనగర్‌కాలనీకి చెందిన వస్కర్ల మురళీధర్ (78) మృతి చెందగా ఆయన నేత్రాలను కుమారుడు శరత్‌బాబు దానం చేశారు. బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన చెన్న నాగేశ్వరరావు (61) మృతి చెందగా ఆయన నేత్రాలను కుమారుడు భానుప్రకాశ్ దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్‌కు పంపామని ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్.అనంత పద్మనాభం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి మండలస్థాయి క్రీడలు



కామేపల్లి: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం నుంచి మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పి.ప్రసాదరావు, కోఆర్డినేటర్ ప్రసాదరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న అండర్–14, అండర్–17 విద్యార్థినులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. 30న విద్యార్థులకు అండర్–14, అండర్–17 విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలు నిర్వహిస్తున్నామని వివరించారు.

మట్టి విగ్రహాలనే వాడాలి



మట్టి విగ్రహం చేస్తున్న స్నేహిత్

ఖమ్మంఅర్బన్: నగరంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన 5వ తరగతి విద్యార్థి మామిళ్లపల్లి స్నేహిత్ మట్టి విగ్రహాలపై ప్రచారం చేస్తున్నాడు. రాయిపై వినాయకుడి విగ్రహం తయారు చేసి, అక్కడివారికి మట్టి విగ్రహాలు వాడాలని సూచిస్తున్నాడు. చిన్న వయసులోనే అతడు చేస్తున్న ప్రయత్నాన్ని పలువురు అభినందిస్తున్నారు.

చిన్నారుల ఔదార్యం



దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్/ఖమ్మంవైద్యవిభాగం: నగరంలోని మమత వైద్యశాల రోడ్డులోని మంజీరా అపార్ట్‌మెంట్ చిన్నారులు ఏటా చందాలు వసూలు చేసి వినాయకచవితి వేడుకలను నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా ఈ ఏడాది కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు డబ్బును పోగుచేశారు. కానీ, ఆ చిన్నారులకు మరో ఆలోచన వచ్చింది. ఉత్సవాలకు బదులు ఎవరికైనా సాయం చేస్తే బాగుంటుందని ఆలోచించారు. వెంటనే స్థానిక ఉపాధ్యాయుడు బండి నాగేశ్వరరావుకు విషయం తెలిపారు. ఆయన వారిని అన్నం సేవా సమితి ఆశ్రమానికి తీసుకెళ్లి, సేకరించిన రూ.10 వేలతో దుప్పట్లు కొనిచ్చారు. కార్యక్రమంలో చిన్నారులు జస్విత్, చోటి, సాహితి, జోషిత, అపార్ట్‌మెంట్‌వాసులు మోహన్‌దాస్, గోపాలరావు, అర్జున్‌రావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దాడిలో యువకుడి మృతి

ఖమ్మంఅర్బన్: నగరంలోని ధంసలాపురానికి చెందిన అశోక్‌రెడ్డి (29) బంధువులు దాడిచేసి గాయపర్చగా హైదరాబాద్ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలానికి చెందిన అశోక్‌రెడ్డి ధంసలాపురానికి చెందిన అంజలిని కులాంతర వివాహం చేసుకొని రెండేళ్లుగా అత్తగారి ఇంట్లో ఉంటున్నాడు. ఈ నెల 22న అశోక్‌రెడ్డి వద్ద ఉన్న రూ.30 వేలు కావాలని అత్త రుక్మిణమ్మ అడిగింది. ఈ విషయంలో అశోక్‌రెడ్డికి అత్త ఇంటి సభ్యులకు ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో అశోక్‌రెడ్డిపై మామ రాఘవులు, అత్త రుక్మిణమ్మ, బావ మరుదులు తిరుపతిరావు, నాగరాజు, లాజర్ దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ తరలించి చికిత్స జరిపిస్తుండగా సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడాలని వినతి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ శ్రీనివాసరెడ్డి

ఖమ్మంజెడ్పీసెంటర్: చైనీస్‌గూడ్స్, విదేశీ డ్రింక్స్, కూల్ డ్రింక్స్, ప్లాస్టిక్, డ్రగ్స్‌ను నిషేధించాలని కోరుతూ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం బైపాస్ రోడ్డులోని స్కూల్ వద్ద నుంచి విద్యార్థులు ప్రదర్శనగా వెళ్లి ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా పర్యావరణం, సమాజం కలుషితానికి కారణమవుతున్న పలు అంశాలను ఎంపీకి వివరించారు. ఎంపీ మాట్లాడుతూ ఈ అంశాలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీతో మాట్లాడి వివరిస్తానన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం జి.లక్ష్మణ్, ఎంజీఎం సుధాకర్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షరభారత్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

కామేపల్లి: సాక్షర భారత్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని సాక్షరభారత్ కోఆర్డినేటర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుములు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాక్షరభారత్ కోఆర్డినేటర్లు సంపూర్ణ అక్షరాస్యత సాధనకు సైనికుల్లా పని చేస్తూ ప్రజలను చైతన్యపర్చుతూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. అయినా ప్రభుత్వం మాత్రం సాక్షరభారత్ సిబ్బంది పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తోందన్నారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యుడు మేకల మల్లిబాబుయాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ల రాష్ట్ర కమిటీ సభ్యులు చాగర్ల అంజలి, జిల్లా నాయకులు ఎస్‌కే ఖాజా, వీసీఓలు ఆలోత్ శివ, య.ఉమారాణి, భూక్య శంకర్‌నాయక్, భట్టు హిరాణీ, ఇస్లావత్ బీమా, మామిడాల మోహన్‌రావు పాల్గొన్నారు.

జింకలబంజరలో ఉచిత వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న జితేందర్‌నాయక్

కామేపల్లి: మండల పరిధిలోని కొప్పెన్‌బంజర గ్రామపంచాయతీలోని జింకలబంజరలో కామేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అడావత్ జితేందర్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 65 మంది రోగులు హాజరు కాగా ఐదుగురిని జ్వరపీడితులుగా గుర్తించారు. జ్వరపీడితుల నుంచి మలేరియా, టైఫాయిడ్, డెంగీ వైద్య పరీక్షల నిమిత్తం రక్తపు నమూనాలను సేకరించారు. అనంతరం గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో వైద్యసిబ్బంది పారిశుద్ధ్య పనులను చేపట్టారు. కార్యక్రమంలో హెచ్ఈఓ బి.ధూప్‌సింగ్, హెచ్ఎస్ రాజు, హెచ్‌వీ భద్రమ్మ, ఏఎన్ఎం సునీత, ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమను గుర్తించాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తూ సుందర ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కోరారు. సోమవారం నగరంలోని గిరిప్రసాద్‌భవన్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇంటర్వ్యూ

ఎస్.వెంకటేశ్వర్లు..

అంశం : సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణ

మండల లోక్‌శిక్షకేంద్ర కోఆర్డినేటర్



ప్రశ్న: మండలంలో లోక్‌శిక్ష కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?

జవాబు: మండలంలో 17 పంచాయతీల్లో 17 కేంద్రాలు ఉన్నాయి.

ప్రశ్న: ఎంతమంది అభ్యాసకులు ఉన్నారు..?

జవాబు: మండలంలో మొత్తం 340 మంది అభ్యాసకులు ఉన్నారు. వారికి పంచాయతీకి ఇద్దరు చొప్పున ఉన్న గ్రామ లోక్‌శిక్షకుల ద్వారా బోధిస్తున్నాం.

ప్రశ్న: అన్ని కేంద్రాల నిర్వహణకు భవన సదుపాయం ఉందా? వాటిని ఎక్కడ నిర్వహిస్తున్నారు?

జవాబు: అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లోనే కొనసాగిస్తున్నాం.

ప్రశ్న: లోక్ శిక్షకులకు, కేంద్రాలకు అందించే పేపర్ బిల్లులు సకాలంలో వస్తున్నాయా?

జవాబు: గతేడాదిగా ఇచ్చే కొద్ది మొత్తం గౌరవ వేతనం రావడం లేదు. పేపరు బిల్లు రాలేదు. దీంతో చాలా ఇబ్బంది ఎదురవుతోంది. పని భారం మాత్రం పెరుగుతోంది.

రఘునాథపాలెం:

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'దయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
1) క్రిట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ అసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.



Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now $(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1 p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore



BANK
POs, Clerks
Special
Reasoning

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c

విద్యా, ఉద్యోగ సమాచారం;
ప్రవేశాలు, ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు,
ఫెలోషిప్‌లకు సంబంధించిన లేటెస్ట్
అప్‌డేట్స్ కోసం క్లిక్ చేయండి..
www.sakshieducation.com


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



మెరుగైన వైద్యం అందించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ లోకేష్‌కుమార్

ఖమ్మంసహకారనగర్:

సీజనల్ వ్యాధుల ముప్పు లేకుండా ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఆస్పత్రుల అభివృద్ధి కమిటీ సమావేశంలో సమీక్షించారు. వర్షాకాలంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల ప్రభావం లేకుండా సత్వర వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లోనే 100 శాతం ప్రసవాలు జరిగేలా అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను చైతన్యవంతం చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణకు నిరుపయోగ బావులు, మురికి గుంతలను పూడ్చించాలని ఆదేశించారు. గర్భిణుల పేర్ల నమోదులను సమీక్షించాలని, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లను భాగస్వామ్యులను చేయాలని, కేసీఆర్ కిట్ల పంపిణీపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఆరోగ్యశ్రీ సేవలను, 104, 108 వైద్యసేవలను మరింత విస్తృత పరచాలని కోరారు. వైద్యపోస్టుల ఖాళీలపై డీఎంహెచ్‌ఓ కొండల్‌రావుతో చర్చించారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ హన్మంతు కొడింబా, డీఆర్వో శివ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ మారుపాక నాగేష్, డీపీఓ శ్రీనివాసరెడ్డి, ఐసీడీఎస్ పీడీ వరలక్ష్మి, డీసీహెచ్‌ఎస్ మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

- సీజనల్ ముప్పు లేకుండా చూడాలి
- ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి
- జిల్లా ఆస్పత్రుల అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి నిధుల వివరాలివ్వాలి

ఖమ్మంసహకారనగర్: ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన ప్రత్యేక నిధుల నివేదికలను సెప్టెంబర్ 2వ తేదీలోగా సమర్పించాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జెడ్పీలో ప్రజావాణి అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం వివిధ శాఖలకు కేటాయించిన నిధుల్లో శాఖల వారీగా కేటాయింపుల వివరాలు అందజేయాలన్నారు. జిల్లాలో 41శాఖలకు ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసి లబ్ధిదారులకు లబ్ధిని చేకూర్చాలన్నారు.

ఆత్మహత్యల నివారణ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు

ఖమ్మంవైద్యవిభాగం: సెప్టెంబర్ 1నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న ఆత్మహత్య నివారణ వారోత్సవాల్లో భాగంగా ముద్రించిన కరపత్రాన్ని డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు సోమవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..క్షణికావేశంతో కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలకు పాల్పడే ముందు ఒక్క నిమిషం ఆలోచిస్తే, బతుకు మీద ఆశ పుట్టే అవకాశముందని సూచించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ సంస్థ భారత ప్రతినిధి డాక్టర్ రావులపాటి సతీష్‌బాబు, ఐఎంఏ కార్యదర్శి బొల్లికొండ శ్రీనివాసరావు, ఖమ్మం సైకియాట్రిక్ సొసైటీ కార్యదర్శి కంభంపాటి నారాయణరావు, జిల్లా మలేరియా అధికారి రాంబాబు, డీపీఓంఓ కళావతిబాయి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాలతి పాల్గొన్నారు.

Dukes Waffy PRESENTS SAKSHI arena one School fest
IN ASSOCIATION WITH DELHI PUBLIC SCHOOL Mahendra Hills | Nacharam | Nadergul

చిన్నారుల ప్రతిభకు పట్టం

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'
రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు
సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ
SAKSHI INDIA SPELL Bee 2017 SAKSHI MATH BEE

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగిరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్ మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్),

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాల కోసం... (ఉ.10గం.ల నుంచి సా. 6 గం.ల మధ్య సంప్రదించగలరు)
Khammam Sakshi City Office, 2nd floor, Sri Sai Complex, Opp: Shaadikana, Station Road, Khammam. Naga Seshu & Shivakumar Reddy
9912220600 / 9010832224కు కాల్ చేయవచ్చు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీ పొంగులేటి, మేయర్ పాపాలాల్



బహుమతులు ప్రదానం చేస్తున్న మార్కెట్ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ

- పాఠశాలల క్రీడాపోటీల ప్రారంభంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం అర్బన్:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాండురంగాపురంలో ఖమ్మం కార్పొరేషన్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ పాపాలాల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. నేటి పిల్లలు, యువత మొబైల్ గేమ్స్, స్మార్ట్‌ఫోన్ వినియోగంలో ఎక్కువ సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, ఈ తీరు మారాలని అన్నారు. క్రీడల పట్ల మక్కువ కనబరిచి, ఎంచుకున్న ఆటలో సత్తా చాటాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తోందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేయర్ డాక్టర్ పాపాలాల్ మాట్లాడుతూ..ఆటల పోటీల్లో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో తలపడ్డారు. కార్యక్రమంలో ఆక్టోపస్ ఏసీపీ వెంకటేశ్వర్లు, పాఠశాల క్రీడల కన్వీనర్ జానకి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నర్రా ఎల్లయ్య, శ్రావణ్, ఆకుల మూర్తి, కీసర పద్మజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేసిన ఆర్జేసీ కృష్ణ..

మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల స్థాయి క్రీడల్లో గెలుపొందిన వారికి ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ బహుమతులు అందజేశారు. కబడ్డీలో ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. కేజీబీజీ విద్యార్థులు ద్వితీయ, ఖోఖోలో టేకులపల్లి ప్రథమ, గాంధీనగర్ పాఠశాల ద్వితీయ, వాలీబాల్‌లో హార్వెస్ట్ పాఠశాల ప్రథమ, న్యూఇరా ద్వితీయ బహుమతులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

మీలోని ప్రతిభకు చక్కటి అవకాశం
సాక్షి సాక్షి SAKSHI TV
ఉమ్మడి నల్గొండ జిల్లాల్లోని మిర్యాలగూడెం, సూర్యాపేట, భువనగిరి, నల్గొండ ఏరియాల్లో
A.C.O. గా పని చేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను.
- అర్హతలు : డిగ్రీ పాస్ / ఫెయిల్
- వయస్సు : 19 నుండి 30 సం॥ల లోపు
- అనుభవం : ఇతర దినపత్రికలలో సేల్స్ విభాగంలో పని చేసిన వారు, వివిధ కంపెనీలలో మార్కెటింగ్ రంగాలలో పని చేసిన వారు, కొత్తవారు కూడా ధరఖాస్తు చేయవచ్చును.
- ఇంటర్వ్యూ తేది : 01-09-2017 శుక్రవారం, ఉ॥ 11 గం. నుండి మ॥ 2 గం. వరకు

ఇంటర్వ్యూ జరుగు స్థలం
సాక్షి యూనిట్ ఆఫీస్
తనికెళ్ళ గ్రా॥, కొణిజర్ల మం॥ ఖమ్మం జి॥
సెల్ : 97053 40866

మార్కెటింగ్ రంగంపై ఆసక్తి ఉన్నవారు బయోడేటా, 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, జిరాక్స్ సర్టిఫికెట్లతో సంప్రదించండి.

ఫారెస్ట్ బీట్ అధికారి పరీక్షల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలంటౌన్: ఫారెస్ట్ బీట్ అధికారి ఉద్యోగ నియామకానికి టీఎస్‌పీఎస్‌సీ ద్వారా నిర్వహించబడే పరీక్షలకు అవసరమయ్యే శిక్షణను ఉచితంగా ఐటీడీఏ ద్వారా ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పొందుటకు ముందుగా (www. studycircle. cgg. gov. in/ tstw)వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆన్‌లైన్ కాపీతో ప్రిన్సిపాల్ పీఈటీసీ, ఐటీడీఏ భద్రాచలం నందు రిపోర్టు చేయాలన్నారు. ఈ ఆన్‌లైన్ దరఖాస్తులు 28 నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు స్వీకరించబడతాయన్నారు. దరఖాస్తు దారుల నుంచి ఇంటర్ మార్క్స్ మెరిట్ ఆధారంగా 100మందిని తీసుకుంటామని, అందులో ఎస్టీ 75, ఎస్సీ 15, బీసీ 10మందికి మహిళలకు 33, దివ్యాంగులకు 3శాతం మందిని ఎంపిక చేసి కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు సమాచారం కోసం 9949517122, 8500472083 నంబర్లకు సంప్రదించాలన్నారు.

మీ ఆత్మీయుల పదవీ విరమణకు అందమైన ప్రకటన ఇవ్వండి
ఈ ప్రకటనలపై 15% ప్రత్యేక డిస్కౌంట్
SAKSHI MEDIA GROUP
9912220596, 9912220600, 9912199147


మాతృభాష మాధుర్యమెంతో...

తెలుగు భాష మధురమైన అమృతభాండం. మాట్లాడేందుకు ఎంతో సరళంగా ఉంటుంది. 2008లో కేంద్ర ప్రభుత్వం మన భాషకు ప్రాచీన హోదా కల్పించింది. ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషల్లో తెలుగు 15వ స్థానంలో ఉండగా, దేశంలో మూడో స్థానంలో ఉంది. తెలుగు భాషకు మూలం సంస్కృతం. మన భాష దాదాపు 70 శాతం వరకు సంస్కృతాన్ని పోలి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 74 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

❖ అమృత భాండం...అచ్చ తెలుగు..! ❖ మన భాషను కాపాడుకుందాం
❖ నేడు తెలుగు భాషా దినోత్సవం

తేనెలొలికేభాష...
తెలుగు.!
అమ్మదనం నిండిన
కమ్మనైనభాష...
తెలుగు..!
యాబది ఆరు అక్షరాల
రత్నమాల...తెలుగు...!
ఏదేశమేగినా
నీ ఆత్మబంధువు.....
తెలుగే..!!

అమ్మ–నాన్న, పెద్దమ్మ–పెద నాన్న, అమ్మమ్మ–తాతయ్య.. అచ్చ తెలుగు పిలుపులు.. ఆత్మీయత, అనురాగాలకు ప్రతీకలు. మరే భాషలోనూ ఆ మాధుర్యం దొరకదు. అందుకే మనం అచ్చ తెలుగులోనే మాట్లాడుదాం.మన పిల్లల్ని మాట్లాడిద్దాం.



తెలుగు భాష చిహ్నాలు



తెలుగు భాషను కాపాడుకుందాం

అన్ని భాషల కంటే తియ్యనైనది తెలుగు భాష. కానీ మన భాషను నిర్లక్ష్యం చేస్తున్నాం. ఇప్పటికైనా మాతృ భాషను పరిరక్షించుకునేందుకు సంసిద్ధులవుదాం. ఇంగ్లిష్ భాష మోజులో మన భాషను మరిపోయి విష సంస్కృతికి తెర లేపుతున్నాం. తెలుగు భాషలోని కమ్మదనాన్ని తరతరాలకు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

–ఎస్: చంద్రమోహనాచారి, తెలుగు భాషా పండితులు

మమకారం చూపాలి

పుట్టుకతో వచ్చిన తెలుగు భాష. భావ వ్యక్తీకరణకు ఎంతైనా అవసరం. తెలుగు మాట్లాడే మనందరం తెలుగుపై మమకారం పెంచుకోవాలి. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు తెలుగు విశిష్టతను వివరించాలి. తెలుగు భాష చరిత్రను పిల్లలకు తెలియజెప్పాలి. తెలుగు పట్ల మమకారం పెంచాలి.

–బి.రాజు, ఉపాధ్యాయుడు



చుంచుపల్లి: క్రీస్తు పూర్వ ఐతరేయ బ్రాహ్మణంలో జాతి పరంగా ఈ తెలుగును ఉపయోగించారు. తెలుగును మొదట తెనుగుగా పిలిచేవారు. అది తర్వాత రూపాంతరం చెంది తెలుగుగా మారింది. ఆంధ్రదేశంలో క్రీస్తుపూర్వం 7వ శతాబ్దం నుంచే అచ్చ తెలుగు గ్రంథాలు అందుబాటులోకి వచ్చాయి. నన్నయ్య కాలం నుంచి తెలుగులో ఇంకా ఎక్కువ రచనలు వచ్చాయి. తెలుగు భాష శాతవాహనుల కాలంలో, ఇక్ష్వాకుల కాలంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిందని చెపుతారు.

ప్రమాదపుటంచుల్లో తెలుగు భాష

ప్రపంచంలో లిపి ఉన్న భాషలు దాదాపు 700 వరకు ఉన్నాయి. అందులో 300 వరకు మాతృభాషలు కనుమరుగయ్యాయి. ఇంకా 200 భాషలు ప్రమాదపుటంచుల్లో ఉన్నాయి. అందులో మన తెలుగు భాష కూడా ఉంది. ఈ తరుణంలో మనం మన భాషను నిర్లక్ష్యం చేస్తే భాషను దూరం చేసుకుని భాష ద్రోహులుగా మిగిలిపోతాం. అందుకే మనమందరం తెలుగులోనే మాట్లాడుదాం. తెలుగును కాపాడుకుందాం. మన ముందు తరాలవారికి తెలుగు గురించి తెలియపరుద్దాం.

పిల్లలోల్ ఆసక్తి పెంపొందించాలి

ప్రస్తుతం పదోతరగతి ఇంగ్లిష్ మీడియం పిల్లలు కనీసం ఒక్క వాక్యం కూడా తెలుగులో తప్పులు లేకుండా రాయలేకపోతున్నారు. మనం మన పిల్లలను మమ్మీ–డాడీ అనే సంస్కృతి నుంచి అమ్మా–నాన్న అనే సంప్రదాయాల వైపునకు మరల్చాలి. తెలుగు సాహిత్యాన్ని చదవాలి. పిల్లలతో చదివించాలి.

తెలుగు సాహిత్యంలో ‘సిద్ధారం’ సుగంధాలు



వేమన, దాశరథి శతావధాన అవార్డులు అందుకుంటున్న చిన్నారులు

సత్తుపల్లిరూరల్: కథ, కవిత, గేయం, పద్యం, నవల.. ఇలా తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నాయి. పద్య సాహిత్యంలో శతక సాహిత్యం ఒక భాగం. శతక పద్యాలను కంఠస్థం చేస్తే పిల్లలలో జ్ఞాపక శక్తి పెరుగుతుంది. రాయగా రాయగా లేఖనంలో తప్పులు సవరించుకుంటారు. విద్యార్థులకు చక్కని దస్తూరి అలవడుతుంది. శతక పద్యాలు నేర్చుకోవడం వల్ల ఇన్ని ప్రయోజనాలున్నాయి. సత్తుపల్లి మండలంలోని సిద్ధారం యూపీఎస్ విద్యార్థులు ఐదేళ్లుగా మాతృభాషకు వన్నెలద్దుతున్నారు. అవధాన ప్రక్రియలు నిర్వహిస్తూ ఆరుసార్లు రికార్డులు సృష్టించారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదయ్యారు.

- తోటకూర భవాని, తోటకూర విజయలక్ష్మి దాశరథి శతకాన్ని సంపూర్ణంగా నేర్చుకున్నారు. 100 మంది విద్యార్థులు పృచ్ఛకులుగా ఉన్నారు.
- గొల్లమూడి నాగవంశి, చింతకాయల శ్రీలత వేమన శతకంలోని 100 పద్యాలు కంఠస్తం చేశారు. 100 మంది విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ పద్యధారణ శతావధానాన్ని నిర్వహించి రికార్డు సాధించారు.
- చిలకా రాహుల్ వేమన శతకంలో 100 పద్యాలు కంఠస్తం చేసి 8 నిమిషాలలో అప్పగించారు. అప్పటి వరకు ఉన్న 12 నిమిషాల రికార్డును అధిగమించి తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు.
- గొల్లమూడి నాగవంశి వేమన శతకం, సుమతి శతకం, కృష్ణశతకం, దాశరథి శతకం, కుసుమశతకం.. ఐదు శతకాలలో 505 పద్యాలు ధారణ చేసి వరుసగా అప్పగించాడు. పద్య పఠనంలో ఇది ఒక రికార్డు.
- చింతకాలయ శ్రీలత తాత చెప్పిన కథలు పుస్తకంలోని 50 కథలు, 50 పద్యాలు కంఠస్తం చేసి 8 మంది పృచ్ఛకులతో పద్య కథావధానం చేసింది. ఇదొక నూతన ప్రక్రియ.





ప్రశంస పత్రాలతో చిలకా రాహుల్, జి. యామినిశ్రీ



వేమన శతక పఠనం అవార్డుతో యామినిశ్రీ

మాతృభాషకు చిన్నారుల నీరాజనం



మాతృభాషల్లో ఈ సిద్ధారం యూపీఎస్ చిన్నారులు ఎంతో ప్రతిభ చూపుతున్నారు. శతక పద్యాలతో ఆరుసార్లు తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించడమంటే మామూలు విషయం కాదు.

–బి.రాములు, ఎంఈఓ, సత్తుపల్లి

పఠన లేఖన నైపుణ్యాలు సాధించారు



శతక పద్యాలు చదవడం, రాయడం ద్వారా మాతృ భాషలో వీరు చక్కని పఠన, లేఖన నైపుణ్యాలు సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన సిద్ధారం యూపీఎస్ హెచ్‌ఎం బి.మధుసూదన్‌రాజు, మాదిరాజు మాలతి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనీయులు.

–ఎస్.రాజేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం, సత్తుపల్లి


- గద్దల యామినిశ్రీ వేమన శతకంలోని 100 పద్యాలు కంఠస్తం చేసింది. చివరి పద్యం చివరి వాక్యంతో ప్రారంభించి మొదటి పద్యం మొదటి వాక్యం వరకు వెనుక నుంచి చివరు వరకు 400 వాక్యాలు అప్పగించింది. 8 ఏళ్ల వయసుగల యామినిశ్రీ పద్య పఠనంలో వినూత్న రికార్డు సాధించింది. పలువురి భాషా పండితులు ప్రశంసలు పొందింది.

క్రీడాజ్యోతులు

నేడు అంతర్జాతీయ ఆటల దినోత్సవం

క్రీడాకారులు ఉమ్మడి జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలు దాటిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకాలు సాధిస్తున్నారు. బ్యాడ్మింటన్, సిమ్మింగ్, బాక్సింగ్, కరాటే పోటీ ఏదైనా.. సత్తా చాటుతున్నారు. ప్రథములుగా నిలుస్తున్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల నుంచి దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతున్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఫణీంద్ర ప్రతిభ



మధిర: మధిర పట్టణానికి చెందిన ఫణీంద్ర అండర్–14, అండర్–16 విభాగాల్లో అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాడు. 2012–13లో అండర్–14 విభాగంలో కరీంనగర్‌లో జరిగిన 100మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు. వరంగల్‌లో జరిగిన షాట్‌పుట్ విభాగంలో బంగారుపతకం కైవశం చేసుకున్నాడు. మధిరలో జరిగిన మొట్టమొదటి తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో క్రీడల విభాగంలో ప్రభుత్వం నుంచి రూ.10,116 నగదు ప్రోత్సాహకం, ప్రశంసపత్రం అందుకున్నాడు.


పరుగుల వీరుడు.. హనుమంతుడు



సాధించిన గోల్డ్ మెడల్స్‌తో హనుమంతరావు

కొత్తగూడెంటౌన్: పరుగుపందెం పోటీలు ఎక్కడ నిర్వహిస్తే అక్కడ హనుమంతుడుంటాడు. పతకం పట్టుకెళ్తాడు. రుద్రంపూర్(కొత్తగూడెం)కు చెందిన బి హనుమంతరావు 13సార్లు జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించాడు. పలువురి ప్రశంసలు పొందాడు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో ఓఎస్‌డీ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అంతర్జాతీయస్థాయిలో పతకం సాధించడమే తన లక్ష్యమని పేర్కొంటున్నాడు. 2002, 2003, 2005, 2006, 2017 సంవత్సరాల్లో అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. 2005లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్–19 విభాగంలో పుణేలో జరిగిన 4,400 మీటర్ల పరుగు పందెంలో 2వ స్థానంలో నిలిచాడు.

స్విమ్మింగ్ ధనుష్



పుణేలో జరిగిన ఈత పోటీల్లో పాల్గొన్న ధనుష్‌రెడ్డి

ఖమ్మంరూరల్: ముదిగొండ మండలం మాధారం గ్రామానికి చెందిన మోర్తాల ధనుష్‌రెడ్డి ఈత పోటీల్లో జాతీయస్థాయిలో జిల్లా ఖ్యాతి చాటుతున్నాడు. రెండు నెలల క్రితం ఖమ్మంలో నిర్వహించిన ఈత పోటీల్లో పాలేరు నుంచి ఖమ్మం వరకు 45 కిలో మీటర్లు ఏడున్నర గంటల్లోనే చేరుకుని ఆసియా ఖండంలోనే ప్రథముడిగా నిలిచాడు. రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో జరిగిన 100మీటర్ల ఫ్రీస్టైల్ నెగ్గి మరో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. గతంలో జూనియర్, సబ్‌జూనియర్ పోటీల్లో 200 మీటర్లు, 50మీటర్ల ఫ్రీస్టైల్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించాడు. ఈఏడాది వచ్చే సెప్టెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు చండీగఢ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ప్రస్తుతం ధనుష్ హైదరాబాద్‌లోని ఓ ప్రవేట్ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు.

‘స్వర్ణ’ గిరిపుత్రుడు.. శివప్రసాదరాజు

మణుగూరురూరల్: మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన గిరిపుత్రుడు జె. శివప్రసాదరాజు స్థానికంగా ఒక దుకాణంలో పనిచేస్తూ జాతీయస్థాయిలో స్వర్ణం సాధించాడు. మాస్టర్స్ అథ్లెటిక్స్ పోల్ వాల్ట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి సింగపూర్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కానీ అక్కడకు వెళ్లే ఆర్థిక స్థోమత లేక అంతర్జాతీయస్థాయిలో తన ప్రతిభ చాటుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నాడు. జాతీయస్థాయిలో ప్రతిభ చాటేందుకు స్థానిక ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సహకరించిందని తెలిపాడు.



పతకాలతో శివప్రసాదరాజు

స్వర్ణపతక ధారి సుధాకర్..!



సీహెచ్ సుధాకర్

పరుగుపందెంలో 11 స్వర్ణ, 4 రజత, 4 కాంస్య పతకాలు

ఖమ్మంస్పోర్ట్స్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం వద్దేగూడేనికి చెందిన సీహెచ్ సుధాకర్ పరుగు పందెంలో 19 పతకాలు సాధించాడు. 11 స్వర్ణ పతకాలు, 4 రజత, 4 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. సుధాకర్ డిగ్రీ ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో పూర్తి చేశాడు. ఇప్పటివరకు రెండు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించగా దాదాపు 40 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి 19 పతకాలు తీసుకొచ్చాడు. 2016లో కోయంబత్తూర్‌లో జరిగిన జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రంనుంచి ప్రాతినిధ్యం వహించిన సీహెచ్. సుధాకర్ అండర్–20విభాగంలో 100 మీటర్ల పరుగులో స్వర్ణ పతకం, 4‘‘100 రిలేలో కాంస్య పతకం దక్కించుకున్నాడు. తమిళనాడురాష్ట్రం కోయబత్తురులో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాపియన్‌షిప్‌లో 100 మీటర్లు పరుగులో స్వర్ణ పతకం దక్కించుకొవడమే కాకుండా ఉత్తమ టైమింగ్ చేయడం విశేషం. 2017లో జూలైలో భువనేశ్వర్‌లో జరిగిన ఆసియాన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి 4‘‘100 రిలేలో పాల్గొన్నాడు. 2013 నుంచి సుధాకర్ విజయప్రస్థానంలో పతకాల పరంపర కొనసాగుతూనే ఉంది.

బ్యాడ్మింటన్ ఆణిముత్యం పవన్‌కృష్ణ

ఖమ్మంస్పోర్ట్స్: ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి పవన్‌కృష్ణ బ్యాడ్మింటన్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాడు. అండర్–15, 17 కేటగిరీల్లో ఎన్నో మైలురాళ్లు దాటాడు. 2016లో బిహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. 2016 డిసెంబర్‌లో కర్నాటక రాష్ట్రం ఉడిపిలో జరిగిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. 2015లో జమ్ము కాశ్మీర్‌లో జరిగిన జాతీస్థాయి పాఠశాలల అండర్–14 విభాగంలో సింగిల్స్‌లో స్వర్ణ పతకం సాధించాడు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న టి. పవన్‌కృష్ణ హైదరాబాద్‌లోని గోపిచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. తన తల్లితండ్రుల ప్రోత్సాహం వల్లే ఈస్థాయికి ఎదిగినట్లు పవన్‌కృష్ణ తెలిపారు.



టి.పవన్‌కృష్ణ